ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20 జనగామ

గురువారం 24, ఆగస్టు 2017

మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలి

- పర్యావరణాన్ని కాపాడుకుందాం
- నీతి కథలు చదివి నైతిక విలువలు పెంచుకోవాలి
- కలెక్టర్ శ్రీదేవసేన

వివరాలు : 20లో..



మట్టి వినాయక ప్రతిమను తయారుచేస్తున్న కలెక్టర్ శ్రీదేవసేన



- రేషన్ డీలర్లకు యంత్రాల పంపిణీ
- సెప్టెంబర్ 1 నుంచి అమలు
- ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా పర్యవేక్షణ
- బినామీలకు చెక్

వివరాలు : 2లో..



రేషన్ డీలర్లకు ఈ పాస్ పరికరాలు అందిస్తున్న జాయింట్ కలెక్టర్ వనజాదేవి (ఫైల్)

రేషన్ దుకాణాల్లో.. e-పాస్



రేషన్‌షాపులను గాడిలో పెట్టడంతో పాటు అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఈ-పాస్ విధానం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్డుదారుడు, కార్డులో ఉన్న కుటుంబసభ్యులు వేలిముద్ర పెట్టి సరుకులు తీసుకోవాల్సి ఉంటుంది. దీనివల్ల రేషన్‌డీలర్ల అక్రమాలు అరికట్టడంతో పాటు బోగస్ లబ్ధిదారులను గుర్తించవచ్చు. జిల్లాలో అన్ని రేషన్ దుకాణాల్లో ఈ యంత్రాలను అందుబాటులోకి రానున్నాయి. దీనికి తోడు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలను కూడా ఏర్పాటు చేయనున్నారు. సెప్టెంబర్ 1 నుంచి ఈ విధానం అమలులోకి రానుంది. జిల్లాలో మొత్తం 354 రేషన్ దుకాణాలు ఉండగా, ఆహార భద్రత కార్డులు 1,62,263 ఉన్నాయి. ఈ పాస్ విధానం అమలుతో అర్హులు మాత్రమే లబ్ధిపొందే అవకాశం ఉంటుంది.

- జనగామ, ఆంధ్రజ్యోతి

ఆర్టీసీకి అవార్డు



హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకుంటున్న జనగామ ఆర్టీసీ సిబ్బంది

'జంగా'కు మరో అవకాశం

- 31 వరకు కొనసాగిస్తూ హైకోర్టు ఉత్తర్వులు
- రద్దుపై ట్రిబ్యునల్‌ను ఆశ్రయించే అవకాశం కల్పించిన కోర్టు

7

వివరాలు : 3లో..

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

'మ్యాక్స్' ఔట్!

- ఆస్పత్రి లైసెన్స్ రద్దు చేసిన డీఎంహెచ్‌వో
- విచారణకు హాజరుకాని వైద్యులు
- ఆస్పత్రిలోనే ముగ్గురు మహిళా పేషెంట్లు



వివరాలు వెల్లడిస్తున్న డీఎంహెచ్‌వో అన్నప్రసన్న



అక్షర వాచస్పతి స్మరణలో..

నేడు దాశరథి రంగాచార్య జయంతి

వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు

ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్

8

రేషన్‌దుకాణాల్లో ఈ-పాస్

జనగామ, ఆంధ్రజ్యోతి

ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ (ఈ పాస్) విధానం రానే వచ్చింది. రేషన్‌కార్డు దారులు వేలిముద్ర పెడితే గానీ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి సరుకులు ఇవ్వరిక. రేషన్‌షాపులను గాడిలో పెట్టడంతో పాటు అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఈ-పాస్ విధానంపై గత కొన్ని నెలలుగా కసరత్తు చేసిన విషయం విదితమే. తొలుత హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో ఫైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేయగా వందల కోట్ల రూపాయల ప్రజాధనం ఆదా అయిన క్రమంలో రాష్ట్రమంతటా ఈ పాస్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక ఎట్టి పరిస్థితుల్లోను సెప్టెంబర్ నుంచి ఈ-పాస్ విధానం ద్వారానే రేషన్ సరుకులు పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే రేషన్ డీలర్లకు ఈ పాస్ పరికరాలను అందజేసి వాటి పనితీరును వివరించారు. అక్రమాలకు తావులేకుండా ఈ పరికరం ద్వారా జరిగే పరిణామాల గురించి వివరించారు. ఒయాసిస్ అనే ఏజెన్సీ రేషన్‌కార్డుదారుల వివరాలను ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌కు అనుసంధానించింది. దీంతోనే తీసుకున్న సరుకుల వివరాలు ఎంత పరిమాణం అన్నది రశీదు రూపంలో వస్తుంది. ఈ వివరాలు పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యాలయంలో ఉన్న సర్వర్‌లో ఎప్పటికప్పుడు నమోదవుతాయి. ఒక వేళ సరుకులు మిగిలిపోతే వెంటనే తెలిసిపోతుంది. కార్డుదారుడు, కార్డులో ఉన్న కుటుంబసభ్యులు వేలిముద్ర పెట్టి సరుకులు తీసుకోవాల్సి ఉంటుంది. ఒక వేళ వేలిముద్రలు సరిపోకుంటే సరుకులు ఇవ్వరు. దీనివల్ల రేషన్‌డీలర్ల అక్రమాలు అరికట్టడంతో పాటు బోగస్ లబ్ధిదారులను గుర్తించవచ్చు. జనగామ జిల్లాలో మొత్తం 354 రేషన్ దుకాణాలు ఉండగా, ఆహార భద్రత కార్డులు 1,62,263 ఉన్నాయి. ఈ పాస్ విధానం అమలుతో అర్హులు మాత్రమే లబ్ధిపొందే అవకాశం ఉంటుంది. బోగస్ కార్డులతో సరుకులు పక్కదారి పట్టకుండ అరికట్టవచ్చు.

- డీలర్లకు యంత్రాల పంపిణీ
- సెప్టెంబర్ 1 నుంచి అమలు
- బినామీలకు చెక్
- ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా పర్యవేక్షణ

బినామీల ఆటలిక సాగవు

నూతన విధానంలో కార్డుదారుల వేలిముద్రే కాకుండా రేషన్‌డీలర్‌ది తప్పనిసరి చేసింది ప్రభుత్వం. అనారోగ్యం, ఇతరత్రా కారణాల వల్ల డీలర్‌తో పాటు అతడి భార్య, కూతురు, కుమారుడు ఇలా నలుగురి వరకు వేలిముద్రలను ఉంచనున్నారు. వారు తప్ప వేరే ఎవరు సరుకులను తీసుకునే అవకాశం ఉండదు. వేలిముద్ర విధానం అమలులోకి వస్తుండటంతో బినామీ డీలర్లు ఎంత మంది ఉన్నరనేది కూడా స్పష్టం కానున్నాయి. ఇక నుంచి బినామీ లబ్ధిదారుల పేరుతో డీలర్లు రేషన్ సరుకులను అక్రమంగా తరలించే అవకాశం ఉండదు. జిల్లాలో అన్ని రేషన్ దుకాణాల్లో ఈ పాస్ యంత్రాలను అందుబాటులోకి తెనున్నారు. దీనికి తోడు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలను కూడా ఏర్పాటు చేయనున్నారు.

డీలర్లు సమయానికి షాపు తెరవాల్సిందే...

నూతన విధానం ద్వారా కార్డుదారులకు ఎదురుచూపులుండవిక. ప్రతి రేషన్ డీలర్ సమయానికి అనుగుణంగా నడుచుకోవాల్సిందే. నిర్దేశిత సమయంలో రేషన్ దుకాణాన్ని తెరిచి సరుకులను పంపిణీ చేయాల్సి ఉంటుంది. ఒక వేళ పాత పద్ధతిని అనుసరిస్తే వేటుపడటం ఖాయం. రేషన్ దుకాణంలో ఏర్పాటు చేసే ప్రత్యేక సాఫ్ట్‌వేర్ జిల్లా కార్యాలయంతో పాటు రాష్ట్ర పౌరసరఫరా శాఖకు అనుసంధానిస్తారు. డీలర్ ఆలస్యంగా రేషన్ దుకాణం తెరిచినా, సరు కులు పంపిణీ చేయకపోయిన తెలిసిపోతుంది. దీంతో పాటు మండలస్థాయి ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలను సకాలంలో సరుకులు చేరుతున్నాయా, తూకం మేరకు సరఫరా అవుతుందా అనే విషయం ఈ పాస్ విధానం ద్వారా తెలుసుకోనున్నారు. ఇప్పటికే ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ సరుకులను తరలించే వాహనాలకు జీపీఎస్ విధానాన్ని సైతం అమలు చేస్తున్నారు.

మండలాల వారీగా రేషన్ దుకాణాలు.. కార్డుల వివరాలు

మండలం	రేషన్ షాపులు	రేషన్‌కార్డులు
జనగామ అర్బన్	22	11371
జనగామ రూరల్	25	11316
లింగాలఘణపురం	26	11048
రఘునాథపల్లి	35	16178
బచ్చన్నపేట	34	12589
నర్మెట	17	7068
తరిగొప్పుల	15	5496
కొడకండ్ల	18	8336
పాలకుర్తి	37	17710
దేవరుప్పుల	28	11777
గుండాల	20	9012
స్టేషన్‌ఘన్‌పూర్	31	15768
జఫర్‌గడ్	23	12742
చిల్పూరు	23	11852
మొత్తం	354	1,62,263



ఈ పాస్ పరికరంతో రేషన్‌డీలర్



లబ్ధిదారుల వేలిముద్రల సేకరణ అనంతరం ఈ-పాస్ విధానం

- రుక్మిణిదేవి, జిల్లా పౌరసరఫరాల అధికారి

జిల్లా వ్యాప్తంగా రేషన్ డీలర్లకు ఇప్పటికే ఈ-పాస్ పరికరాలు అందించాం. వారికి పరికరాల పనితీరుపై అవగాహన సదస్సులు కూడా నిర్వహించాం. రేషన్‌కార్డు లబ్ధిదారుల వేలిముద్రలు, సేకరణ కార్యక్రమం మొదలు కావాల్సి ఉంది. ఆ తర్వాత ఈ-పాస్ విధానం ద్వారా సెప్టెంబర్‌లో రేషన్ సరకులు అందజేస్తాం. లబ్ధిదారుల వేలిముద్రలు, ఐరిష్ ముద్రలను వారివారి ఆధార్‌కార్డుల ద్వారా ఈపాస్ పరికరాలకు అనుసందానం చేసే కార్యక్రమం దాదాపు పూర్తి కావచ్చింది. సెప్టెంబర్ 1 నుంచే ఈ పాస్ విధానం ద్వారా రేషన్ ఇస్తాం. ఈపాస్ పరికరంలో ముద్రలు నమోదై ఉన్న వారిలో ఎవరో ఒకరు రేషన్ షాపునకు వెళ్లి వేలిముద్ర వేస్తేనే రేషన్ అందుతుంది.

టీఆర్ఎస్‌ది మాటల ప్రభుత్వం

■ టీడీపీ హయంలోనే అభివృద్ధి ■ జిల్లా అధ్యక్షుడు కొండం మధుసూదన్‌రెడ్డి



నర్మెట చౌరస్తాలో జెండా ఆవిష్కరిస్తున్న కొండం మధుసూదన్‌రెడ్డి

నర్మెట: జిల్లాలో ఇప్పటివరకు తెలుగుదేశం ప్రభుత్వ హయంలో జరిగిన అభివృద్ధే కనబడుతుందని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు దాటుతున్న జిల్లాకు చేసింది ఏమి లేదని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొండం మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. బుధవారం నర్మెట మండలకేంద్రంలో టీడీపీ మండల స్థాయి విస్తృత సమావేశాన్ని మండల అధ్యక్షుడు సిరిగిరి నర్సయ్య అధ్యక్షతన నిర్వహించారు. మొదటగా చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి టీడీపీ జెండా ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు కొండం మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ మాటలతో మురిపించడం దేశంలో కేసీఆర్ ఒక్కడికే సాధ్యమన్నారు. మండలంలో నాలుగు రిజర్వాయర్‌లున్నా మండలకేంద్రంలోని ఒక్క చెరువును కూడా నింపలేదన్నారు. ఊర చెరువు, నల్ల చెరువు, గండిరామవరం చెరువులను నింపాలన్నారు. లేనిపక్షంలో రైతులు, మిత్రపక్షాలతో గేట్లు ఎత్తి చెరువులను నింపుకుంటామన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. టీడీపీ కార్యకర్తలు గ్రామగ్రామాన పార్టీని బలోపేతం చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో గ్రామ పంచాయతీలను, సొసైటీలను, ఎమ్మెల్యే, ఎంపీ సీట్లను టీడీపీ కైవసం చేసుకుంటుందన్నారు. జనగామలో టీడీపీ జెండా ఎగురడం ఖాయమన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ గోడుగు అరుణ, మండల అధ్యక్షుడు సిరిగిరి నర్సయ్య, గోపగోని అశోక్, గోపగోని యాదగిరి, గడిపె ప్రభాకర్, గద్దల సుదర్శన్, పి. యాదయ్య, బొడికె రత్నం, యాదగిరి. ఎనుగుల రాజు, ప్రశాంత్, రాయరపు ఉపేందర్, ముకుందం, తిరుపతి, సురేష్, సిద్ధేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయం

హరితహారం జిల్లాకు మణిహారం కావాలి ● ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



మొక్కకు నీరు పోస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

జనగామరూరల్ : రాష్ట్రంలోని సబ్బండ జాతులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెంకిర్యాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హరితహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు రూ. 29 వేలతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను, రూ. 40 వేలతో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్‌రూం, సైన్స్ ల్యాబ్ ఆయన ప్రారంభించి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి హెచ్ఎం ఐలయ్య అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో ఎక్కువ మంది వృత్తులపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎం పీపీ బైరగోని యాదగిరిగౌడ్, ఎంపీడీవో మహ్మద్ హాషీం, ఈఓపీఆర్డీ కతలప్ప, ఏపీవో బిక్షపతి, ఎంఈవో బద్రుద్దీన్, డాక్టర్ సుగుణాకర్‌రాజు, సర్పంచ్ దండు తస్యనారాయణ, బాల్దె సిద్దిలింగం, బక్క లక్ష్మణ్, జనగాం వీరందర్‌రెడ్డి, ఉల్లెంగుల కృష్ణ, భానుచందర్, టీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చండి పర్శరాములు, లెనిన్, ఎస్సై పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

‘ఆటా’ జాతీయ అవార్డుకు హరిప్రసాద్ ఎంపిక



← హరిప్రసాద్

చిలుపూర్ : ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతీయేటా కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో నిర్వహించే ఆవార్డి టీచర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అందించే ఆటా జాతీయ అవార్డుకు మండలంలోని మల్కాపూర్‌కు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన కోడెపాక హరి ప్రసాద్ ఎంపికయ్యారు. అక్టోబర్ 8వ తేదీన భద్రాచలంలో జరిగే కార్యక్రమంలో అవార్డును స్వీకరిస్తారు.

'మ్యాక్స్' ఔట్!

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

● ఆస్పత్రి లైసెన్స్ రద్దు చేసిన డీఎంహెచ్‌వో

● విచారణకు హాజరుకాని వైద్యులు

● ఆస్పత్రిలోనే ముగ్గురు మహిళా పేషెంట్లు



లైసెన్సు రద్దయిన మ్యాక్స్ హాస్పిటల్

జనగామ, ఆంధ్రజ్యోతి: అనుమతి లేకున్నా ఆపరేషన్లు చేస్తున్న జిల్లా కేంద్రంలోని మ్యాక్స్ ఆస్పత్రి లైసెన్సును జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్నప్రసన్నకుమారి బుధవారం రద్దు చేశారు. బుధవారం 'ఆంధ్రజ్యోతి' టాబ్లాయిడ్‌లో 'మ్యాక్స్.. మ్యాచ్ ఫిక్స్' శీర్షికన ప్రచురితమైన కథనంపై కలెక్టర్ స్పందించారు. పూర్తి స్థాయి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని డీఎమ్‌హెచ్‌వోను ఆదేశించారు. ఆమె విచారణలో ఆస్పత్రికి కేవలం 'బేసిక్' లైసెన్స్ మాత్రమే ఉండడం, సెల్లార్‌లో ఆస్పత్రిని నిర్వహించడం, హిస్ట్రెక్టమీ ఆపరేషన్లతో పాటు కాన్పులు, సిజేరియన్లు చేస్తుండడం, ఆస్పత్రి బోర్డుపై డాక్టర్ ఎస్. పద్మ పేరు ఉండి ఆమె లేకపోవడం, మత్తుమందు ఇచ్చే డాక్టర్లే అన్ని రకాల ఆపరేషన్లు చేస్తున్న విషయం బయటపడింది. దీంతో బుధవారం ఆస్పత్రి నిర్వాహకులు, డాక్టర్లు విచారణకు హాజరుకావాలని, పూర్తి వివరాలు సమర్పించాలని నోటీసు జారీ చేసినప్పటికీ ఆస్పత్రి నిర్వాహకులు ఎవరూ రాలేదు. కేవలం మెడికల్ షాపు నిర్వహించే వ్యక్తితో పాటు మరొకవ్యక్తి హాజరయ్యారు. వారు డాక్టర్ల గురించి గానీ, ఆస్పత్రిలో జరుగుతున్న ఆపరేషన్ల విషయంలో గానీ పొంతనలేని సమాధానాలు చెప్పడంతో ఆస్పత్రి లైసెన్సును రద్దుచేసినట్లు డీఎంఅండ్‌హెచ్‌వో అన్నప్రసన్నకుమారి తెలిపారు. ప్రస్తుతం ఆస్పత్రిలో సిజేరియన్లు జరిగి చికిత్స పొందుతున్న ముగ్గురు మహిళలు డిశ్చార్జి అయిన వెంటనే ఆస్పత్రిని సీజ్ చేస్తామని అన్నారు. ఆస్పత్రి వ్యవహారానికి సంబంధించి పూర్తి నివేదికను కలెక్టర్‌కు సమర్పించామన్నారు.

'అనుమతిలేని ఆస్పత్రులను మూసివేయాలి'



మాక్స్ ఆస్పత్రి ఎదుట ధర్నా చేస్తున్న ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు

జనగామ, ఆంధ్రజ్యోతి: జిల్లా కేంద్రంలో అనుమతులు లేని ప్రైవేటు ఆస్పత్రులను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సమాఖ్య(ఐద్వా), వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఇర్రి అహల్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎదునూరి వెంకట్రాజం మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్రైవేటు ఆస్పత్రులు మహిళల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని ఆరోపించారు. స్థానిక వినాయక ఆస్పత్రిలో అబార్షన్ సంఘటన మరువక ముందే తాజాగా మ్యాక్స్ ఆస్పత్రిలో క్లినిక్ పేరిట లైసెన్స్ పొంది కాన్పులు చేయడం, ఆపరేషన్లు చేయడం నేరమన్నారు. ఆస్పత్రి ముందు డాక్టర్ పేర్లు ఒకరివి పెట్టి మరొకరి చేత వైద్యం చేయించడం, అనస్థీషియా డాక్టర్లే ఆపరేషన్లు చేయడం, ఆ తర్వాత వారిని నిర్లక్ష్యంగా వదిలివెళ్లడం, పేషంట్లు మృతి చెందినా బయటపడకుండా డబ్బులిచ్చి చేతులు దులుపుకోవడం నేరమన్నారు. క్లీనిక్‌ల పేరుతో నర్సింగ్‌హోంలు నిర్వహిస్తున్న యాజమన్యాలపై కఠిన చర్యలు తీసుకొని మ్యాక్స్ ఆసుపత్రిని వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఎదునూరి అనిత, మానుపాటి కనక లక్ష్మీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పోత్కనూరి ఉపేందర్, జిల్లా నాయకులు సింగారపు రమేష్, మద్దెపురం రాజు, బండి అంజయ్య, మారబోయిన మల్లయ్య, కుమార్, సత్తయ్య, అంబటి సత్యనారాయణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కారోబార్ మృతి

తొర్రూరు: మండలంలోని మడిపెల్లి గ్రామ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పాలకుర్తి గ్రామ పంచాయతి కారోబార్ మృతి చెందినట్లు తొర్రూరు ఎస్సై డి.రమణమూర్తి తెలిపారు. కారోబార్ చిదురాల సోమనారాయణ(48) బైక్ పై తొర్రూరుకు వస్తుండగా ఎదురుగా వచ్చిన లారీ ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య ఉమ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

బాలాజీనగర్‌లో చోరీ - రూ.50 వేలు మాయం

జనగామ టౌన్: పట్టణంలోని బాలాజీనగర్‌లో చోరీ జరిగింది. ఎం. పవన్‌కుమార్ అనే పూల వ్యాపారి కుటుంబసభ్యులతో కలిసి మంగళవారం బంధువుల ఇంటికి వెళ్లి బుధవారం రాత్రి తిరిగి వచ్చేసరికి తాళం పగులగొట్టి ఉంది. అనుమానం వచ్చి బీరువాలో వెతకగా రూ. 50,000 కనిపించలేదు. ఈ ఘటనపై వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

అనుమానాస్పద స్థితిలో రిటైర్డ్ స్టెనో మృతి

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ కోర్డులో స్టేనోగా పనిచేసి విరమణ పొందిన త్రిపురారి నర్సింహమూర్తి(77) స్థానిక విశ్వనాథలాడ్జిలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. జనగామకు చెందిన ఆయన రెండు రోజుల క్రితం మిర్యాలగూడకు వచ్చాడు. లాడ్జిగదిని అద్దెకు తీసుకొని ఉంటున్నాడు. వచ్చిన పనిపూర్తికాక పోవడంతో మంగళవారం రాత్రి బసచేసేందుకు లాడ్జికి వచ్చాడు. లాడ్జి సిబ్బంది బుధవారం గదిలోకి వెళ్లి చూడగా చనిపోయిఉన్నాడు. వన్‌టౌన్ పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి అనారోగ్యంతో మృతి చెంది ఉండొచ్చని భావిస్తున్నారు. కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.

బచ్చన్నపేటలో ముగ్గురి బైండోవర్

బచ్చన్నపేట: గుడుంబా ప్రభావిత వ్యక్తుల పునరావాస పథకంలో భాగంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన ముగ్గురిని తహసీల్దార్ విజయభాస్కర్ ఎదుట బుధవారం బైండోవర్ చేసినట్లు జనగామ ఎక్సైజ్ ఎస్సై సుధీర్‌కుమార్ తెలిపారు. గతంలో గుడుంబా అమ్మి, మానేసిన వారిని గుర్తించి ప్రభుత్వం రూ. 2 లక్షల విలువ చేసే యూనిట్‌లను ఉపాధి కోసం అందజేస్తుందని తెలిపారు. లబ్ధిదారులుగా ఎంపికైన వారు మూడు సంవత్సరాల పాటు సత్ప్రవర్తన కలిగి ఉంటామని లిఖితపూర్వక హామీ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. లబ్ధిదారుల్లో మోత్కురి రాంచంద్రు (తమ్మడపల్లి), గంగరబోయిన కనకయ్య (పడమటికేశ్వాపూర్), సామాల లక్ష్మీ (ఇటుకాలపల్లి) ఉన్నారు. వారికి ఇప్పటికే యూనిట్లు మంజూరు చేయటంతో లబ్ధిపొందుతున్నారని వివరించారు. కార్యక్రమంలో పోలీసులు రాజిరెడ్డి, లింగస్వామి, అనిల్‌కుమార్, హరినాథ్ తదితరులు న్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో మరో మహిళ..

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: శివునిపల్లి పట్టణానికి చెందిన యాదలక్ష్మిని గుడుంబా అమ్మకాలు మానుకుని సత్ప్రర్తన కలిగి ఉండాలని బుధవారం తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్టు ఎక్సైజ్ ఎస్సై అనిల్ తెలిపారు. గతంలో కేసులు ఉన్న వారు ఇకపై గుడుంబా అమ్మకాలు విరమించుకుని గౌరవంగా జీవించాలన్నారు.

గిరిజన తండాల్లో ఎక్సైజ్ దాడులు

● 100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

చిలుపూర్ : మండలంలోని రాజవరం శివారు గిర్నితండా, ఫకీరాతండా, తీగలతండాల్లో ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. బుధవారం ఎక్సైజ్ సీఐ ముకుందరెడ్డి ఆదేశాల మేరకు ఎస్సైలు అనిల్‌కుమార్, గంగాబాయిలు దాడులు నిర్వహించి సుమారు 100 లీటర్ల బెల్లం పానకాన్ని ఇంటి పరిసరాల్లో కనుగొన్నారు. అనంతరం డ్రమ్ముల్లో ఉన్న పానకాన్ని వెలికితీసి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడుంబా మహమ్మారిని పారద్రోలేందుకు ప్రభుత్వం అన్ని చర్యలూ చేపడుతోందన్నారు. గుడుంబా జోలికి వెళ్ళకుండా ప్రభుత్వమందించే ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్ళు వెంకన్న, రవిప్రసాద్, లింగేశ్వర్, సలీం పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

● నలుగురిపై కేసు నమోదు

జనగామ టౌన్: జనగామ పట్టణంలోని ఓ వైన్స్‌షాప్ వద్ద జరిగిన ఘర్షణలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతిచెందినట్లు సీఐ ముసికె శ్రీనివాస్ తెలిపారు. జనగామ పట్టణం గణేష్‌వాడకు చెందిన మారోజు సందీప్(22)తో ఈ నెల 20న రాత్రి కౌశిక్ వైన్స్ వద్ద కొంత మంది గొడవ పడి దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. గాయపడిన సందీప్‌ని చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు జనగామ పట్టణానికి చెందిన చవాన్, బాలు, మంగళ్, సోలంకి సురేష్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రెండిళ్లలో సెల్‌ఫోన్ల చోరీ

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: స్థానిక ఎస్సీ కాలనీలో మంగళవారం రాత్రి రెండు ఇళ్లలో దొంగలుపడ్డారు. బొమ్మగాల్ల రాజయ్య, తాటికొండ నవీన్ ఇళ్లలో కిటికీల గుండా చొరబడ్డారు. రాజయ్య కుటుంబం వేరే గదిలో నిద్రిస్తుండగా కిటికీ ద్వారా లోపలికి వచ్చిన దొంగలు రూ.14500లు, రూ.9000ల విలువైన రెండు సెల్ ఫోన్లను ఎత్తుకు పోయారు. బీరువా తెరవడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. నవీన్ ఇంటిలో 9900 విలువైన సెల్ చోరీ చేశారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడి మృతితో పెద్దరాంచర్లలో విషాదం

జనగామ టౌన్: కలెక్టరేట్ సెకండ్‌ఫ్లోర్ పిట్టగోడపై నుంచి జారిపడిన వృద్ధుడు హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడు. దీంతో పెద్దరాంచర్ల గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన గోపాల్‌రెడ్డి మంగళవారం భూతగదా విషయంలో అధికారులను కలిసేందుకు కలెక్టరేట్‌కు వచ్చి పిట్టగోడపై కూర్చొని బీపీతో కళ్ళు తిరిగి కింద పడగా తీవ్రగాయాలయ్యాయి. అధికారులు వెంటనే హైద్రాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. బుధవారం రాత్రి స్వగ్రామంలో అంత్యక్రియలు చేశారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

పాలకుర్తి : మండలంలోని బమ్మెర గ్రామంలో పేకాట కేంద్రాలపై దాడులు చేసి ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం రాత్రి బమ్మెరలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ. 5.550 వేలు నగదు, నాలుగు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

ఆంధ్రజ్యోతి
జనగామ
4
జనగామ ● గురువారం 24 ఆగస్టు 2017
జనగామ । బచ్చన్నపేట । నర్మెట । తరిగొప్పుల । రఘునాథపల్లి । దేవరుప్పుల । గుండాల

‘వీఆర్వోపై చర్య తీసుకోవాలి’

నర్మెట: మండలంలోని వెల్దండ, కన్నెబోయినగూడెం గ్రామాల వీఆర్వో రవీందర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ రెండు గ్రామాల ప్రజలు బుధవారం తహసీల్దార్ శ్రీపతి వెంకటేశంగౌడ్‌కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా చంచు రాజు, గొల్లపల్లి కర్ణాకర్ మాట్లాడుతూ వీఆర్వో రైతులకు, విద్యార్థులకు అందుబాటులో ఉండడంలేదని, విధులకు సక్రమంగా హాజరుకాకుండా తనకు ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. విద్యార్థులకు సర్టిఫికెట్లను సరైన సమయంలో అందించడం లేదన్నారు. రెండు గ్రామాలకు రవీందర్‌ను తొలగించి అందుబాటులో ఉండే అధికారిని నియమించాలని కోరారు. కార్యక్రమంలో రాజు, ప్రవీణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ..

డీజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు



పురేందర్‌భట్, ఎస్సై, గుండాల

ప్ర: వినాయక చవితికి డీజేలు అనుమతి ఇస్తున్నారా?

జ: డీజేలకు ఎలాంటి అనుమతులు లేవు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటాం. మైకు ఏర్పాటుకు తప్పని సరిగా అనుమతి తీసుకోవాలి. రాత్రి 9 గంటల తర్వాత మైకులు వినియోగించరాదు.

ప్ర: మండపాల ఏర్పాటుకు ఎలాంటి సూచనలు ఇస్తున్నారు?

జ: గ్రామాల్లోని ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటుచేశాం. వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారు పూర్తి వివరాలు తెలియజేయాలి. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా 24 గంటలు మండపం వద్ద నిర్వాహకులు ఉండాలి.

ప్ర: శాంతిభద్రతల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: వినాయక మండపాలు ఏర్పాటు చేసిన చోట నిరంతరం పర్యవేక్షిస్తాం. రాత్రి పూట గస్తీ నిర్వహిస్తాం. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం

- గుండాల

అభాసుపాలవుతున్న ‘హరితహారం’

● పశువులకు మేతగా మారుతున్న మొక్కలు ● పట్టించుకోని అధికారులు ● వృథా అవుతున్న ప్రజాధనం



మొక్క నాటుతున్న ఆర్డీవో వెంకట్‌రెడ్డి (ఫైల్)



పశువులు మేయడంతో ఖాళీగా ఉన్న ఆర్డీవో మొక్క నాటిన గుంత

తరిగొప్పుల: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారి పోతుంది. ఈ నెల ఒకటోతేదీన జనగామ ఆర్డీవో వెంకట్‌రెడ్డి అక్కరాజుపల్లిలో పహణీప్రక్షాళన కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం తరిగొప్పులలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో సుమారు 200 టేకు మొక్కలు నాటించారు. మొక్కలు నాటే క్రమంలో ఆర్భాటం చేసిన అధికారులు మొక్కలపరిరక్షణకు చర్యలు చూపకపోవడంతో నాటిన మొక్కలన్నీ పశువులకు మేతగా మారాయి. ఇక ఆర్డీవో నాటిన మొక్క ట్రీగార్డ్స్ లేకపోవడంతో నాలుగు రోజులకే పశువులకు మేతగా మారి ఇప్పుడు మొక్కలేకుండా కేవలం గుంత మాత్రమే దర్శనమిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావించిన హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కల పెంపకంపై అలసత్వం వహించిన అధికారలుపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

‘ఓపెన్’ అడ్మిషన్లు ప్రారంభం

నర్మెట: తెలంగాణ ఓపెన్ స్కూల్ నందు 2017-18 సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమైనట్లు జడ్పీహెచ్‌ఎస్ నర్మెట స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ బి. భగవాన్ బుధవారం తెలిపారు. 14 సంవత్సరాలు నిండిన వారు 10వ తరగతి పాసైన వారు ఇంటర్‌ఫెయిల్ అయినవారు ఇంటర్మీడియట్ అడ్మిషన్ పొందవచ్చన్నారు. సెప్టెంబర్ 3 వరకు చివరితేదీ, అపరాధ రుసుముతో సెప్టెంబర్ 13 వరకు దరఖాస్తు తేదీ ఉందన్నారు. పూర్తి వివరాలకు అసిస్టెంట్ కో ఆర్డినేటర్ అంకం రవీందర్ సెల్‌నెంబర్ 9441770748ను సంప్రదించాలన్నారు.

హైదరాబాద్‌కు తరలిన భవన నిర్మాణ కార్మికులు

రఘునాథపల్లి రూరల్: హైదరాబాద్‌లో బుధవారం జరిగిన భవన నిర్మాణ రంగకార్మికుల మహాసభకు మండలం నుంచి 150 మంది తరలివెళ్లారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు ఆర్.కొమురయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. హైదరాబాద్‌కు తరలివెళ్లిన వారిలో లక్ష్మయ్య, ఎల్లయ్య, యాదగిరి, శ్రీను, సత్యం, మల్లయ్య, చెరుకు శ్రీను, కొగరి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

‘హామీల అమలులో ప్రభుత్వం విఫలం’

జనగామ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లాకార్యవర్గ సభ్యుడు జంగ బాలయ్య విమర్శించారు. బుధవారం మండలంలోని సిద్దెంకిలో జరిగిన బీజేపీ మండల ముఖ్యకార్యకర్తల సమావేశం పార్టీ మండలాధ్యక్షుడు మార్క ఉపేందర్ అధ్యక్షతన జరగగా బాలయ్య ముఖ్యాతిథిగా హాజరయ్యారు. కేంద్రప్రభుత్వ పథకాలను రాష్ట్రప్రభుత్వం హైజాక్ చేసి తమపథకాలుగా ప్రచారం చేసుకుంటుందన్నారు. ఎన్నికలప్పుడు ప్రజలకిచ్చిన హామీలల్లో ఏ ఒక్కటి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. సమావేశంలో బీజేవైఎం నాయకులు జంగ నర్సింహరెడ్డి, కర్రె నర్సింహారెడ్డి, ఉమేష్, తిరుపతి, నర్సింహులు పాల్గొన్నారు.

‘డీఎస్‌ఎంఎం సదస్సును జయప్రదం చేయాలి’

జనగామ రూరల్: రాష్ట్రంలో దళిత, గిరిజన, మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కేవీపీఎస్ నాయకులు పల్లెర్ల శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వడ్లకొండలో సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశం సౌడ మహేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శంకర్ మాట్లాడారు. బీజేపీ పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కుల దురహంకార హత్యలు పెరుగుతున్నాయన్నారు. ఈనెల 27, 28 తేదీల్లో కేవీపీఎస్ జాతీయ సంఘం దళిత శోషణ్ ముక్తిమంచ్ జాతీయ మహాసభలు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరుగుతున్నాయని, వాటిని జయ్రపదం చేయాలని ప్రజలను కోరారు. సమావేశంలో సౌడ కిరణ్, మంద క్రాంతి, భూపతి యాదగిరి, సురేష్, పంగ మైసయ్య, రాగల యాకయ్య, సూరి, వెంకటయ్య, లక్ష్మి, సుజాత, నర్సయ్య పాల్గొన్నారు.

జనగామ కల్చరల్: కేవీపీఎస్ ఆధ్వర్యంలో జరిగే జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్ పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలోని ఆర్టీసీచౌరస్తాలో శేఖర్ జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి బక్క రవి అధ్యక్షత వహించగా శేఖర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎర్ర ఇసాక్, శంకర్, సౌడ మహేశ్, సౌడ కిరణ్, క్రాంతి, కర్ణాకర్ పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట: ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించే దళిత శోషణ్ ముక్తిమంచ్ జాతీయ సదస్సును జయప్రదం చేయాలని కుల వివక్ష పోరాటసమితి మండలకన్వీనర్ కంతి ప్రవీణ్ పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రధానచౌరస్తాలో కేవీపీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాటాడారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, మహేష్, ప్రశాంత్, రాజు, దయాకర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి రూరల్: దళిత, బీసీలపై జరుగుతున్న దాడులను పూర్తిగా నిలిపివేసి, అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని కేవీపీస్ మండల ప్రధాన కార్యదర్శి కడారి భాస్కర్ అన్నారు. మండలకేంద్రంలోని అంబేద్కర్‌భవన్‌లో గొలనుకొండ చక్రపాణి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన హాజరై మట్లాడారు. అంతకుమందుగా కేవీసీస్ జెండాను భాస్కర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బంద రవీందర్, వెంకటస్వామి, శాగ సోమరాజు, ఇల్లందుల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

‘విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు’

నర్మెట: ఉపాధ్యాయులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం విహించవద్దని, ఆ నిర్లక్ష్యం ప్రభావం విద్యార్థులపై పడుతుందని ఏటీడబ్ల్యూవో డి. నారాయణ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. పాఠ్యాంశాల విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య జాగ్రత్తలపై విద్యార్థులకు సూచనలిచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పంతుల్య, హెచ్‌డబ్ల్యూవో వినోద, ఉపాధ్యాయులు బి.వాసు, సుధాకర్‌రెడ్డి, లక్ష్మణ్, గురు, రవి, రవీందర్, సాంబయ్య తదితరులున్నారు.

ఈజీఎస్ పనుల పరిశీలన

బచ్చన్నపేట: మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధిహామీ పథకం కింద జరిగిన పనులను సీనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ వి. సుధాకర్ బుధవారం పరిశీలించారు. తమ్మడపల్లి గ్రామంలో భూఅభివృద్ధి పనులను పలువురు రైతుల వ్యవసాయ క్షేత్రాల వద్ద పరిశీలించారు. బచ్చన్నపేటలో నిర్మాణంలో ఉన్న శ్మశానవాటిక పనులను చూశారు. అనంతరం స్థానిక ఉపాధి, స్త్రీశక్తిభవన్‌లో జరిగిన టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్‌అసిస్టెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పనులు జరుగుతున్న తీరు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడకూడదని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం కిశోర్‌కుమార్, ఈసీ పరశురామ్ తదితరులున్నారు.



పనులు పరిశీలిస్తున్న అధికారులు

విశ్వబ్రాహ్మణ గ్రామ కమిటీ ఎన్నిక

నర్మెట: విశ్వబ్రాహ్మణ నర్మెట గ్రామకమిటీని బుధవారం మండలఅధ్యక్షుడు వలబోజు శ్రీనివాస్‌చారి, జిల్లా కోకన్వీనర్ పోలోజు అంజయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాడూరి రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షుడిగా బైరోజు ఉపేందర్, ప్రధానకార్యదర్శిగా బైరోజు నర్సింహచారి, సహయకార్యదర్శిగా పిన్నోజు ప్రవీణ్, కోశాధికారిగా దేవరకొండ మల్లేషంలు ఎన్నికయ్యారు.

‘పహాణీ ప్రక్షాళనను సద్వినియోగం చేసుకోవాలి’

తరిగొప్పుల: రైతులందరూ పహణీ ప్రక్షాళన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మహ్మద్‌సలీం అన్నారు. బుధవారం మండలంలోని నర్సాపూర్‌లో చేపట్టిన పహణీసవరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వ్యవసాయ భూములకు సంబంధించి పహణీలో ఏవైనా పొరపాట్లు జరిగితే రైతులు వీఆర్వోకు దరఖాస్తు చేసుకుంటే విచారణ చేపట్టి తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అనిత, ఉప సర్పంచ్ సత్తయ్య, గిర్దావర్ వంశీకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ కృష్ణస్వామి, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి కేంద్రాల్లో పౌష్టిక ఆహారం అందించాలని తహసీల్దార్ కార్యకర్తలకు సూచించారు. నర్సాపూర్‌లో అంగన్‌వాడి కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం అంగన్‌వాడి కేంద్రంలో నిల్వ, వినియోగపు రిజిస్టర్లను తనిఖీ చేసి పిల్లకు అందిస్తున్న రోజువారీ ఆహారపు మెనూను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడి కేంద్రం ముందు బోర్డు లేకపోవడంతో వెంటనే బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ మహ్మద్ సలీం

మామిడి మొక్కల పంపిణీ

బచ్చన్నపేట: గ్రామాల్లో ప్రతీఇంటిలో పండ్లమొక్కలు ఉండాలనే ఉద్దేశంతో ఇంటింటికీ మామిడి మొక్కలు అందజేస్తున్నట్లు డీఆర్‌డీఏ క్లస్టర్ టీఏ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జిల్లాకు 72,600 మొక్కలు రాగా మండలానికి 6850 మొక్కలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లోని ప్రజలకు అందించేందుకు సర్పంచ్‌లకు మొక్కలు అందజేస్తామన్నారు. తీసుకున్న మొక్కలను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు.



మామిడి మొక్కలను తరలిస్తున్న దృశ్యం

గౌడ ఐక్య వేదిక మండలాధ్యక్షుడిగా రమేష్



చిలుపూర్: గౌడ ఐక్యవేదిక మండలాధ్యక్షుడిగా మండలకేంద్రానికి చెందిన గనగోని రమేష్‌ను నియమించినట్లు నియోజకవర్గ అధ్యక్షుడు బూడిద నర్సయ్యగౌడ్ తెలిపారు. బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో రమేశ్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండలాధ్యక్షుడిగా నియమించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, లింగయ్య, రాములు, వెంకన్న, చంద్రమౌళి తదితరులున్నారు.

ఇంటర్వ్యూ..

ఉన్నత విద్యాప్రమాణాలే కేజీబీవీ లక్ష్యం



ఎల్. అన్నపూర్ణ, కేజీబీవీ స్పెషలాఫీసర్, లింగాలఘణపురం

ప్ర: కస్తూర్బా విద్యాలయంలో ఎంత మంది విద్యార్థులున్నారు?

జ: పాఠశాలలో 6 నుంచి 10 తరగతి వరకు 152 మంది విద్యార్థులున్నారు. ఇంకా 48 సీట్లు ఖాళీగా ఉన్నాయి. అర్హత ఉన్న వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం.

ప్ర: కేజీబీవీలో దరఖాస్తు చేసుకోవడానికి ఎవరు అర్హులు?

జ: బడిమధ్యలో మానేసిన, అనాథబాలికలు పాఠశాలలో ప్రవేశం పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు

ప్ర: పాఠశాలలో ఎలాంటి బోధనా పద్ధతులు కొనసాగుతున్నాయి?

జ: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా డిజిటల్ తరగతుల నిర్వహణ, ఆర్ట్, క్రాఫ్ట్, కంప్యూటర్‌విద్య, మార్షల్ ఆర్ట్స్ శిక్షణతో పాటుగా ప్రత్యేకతరగతులు నిర్వహిస్తున్నాం.

ప్ర: గతేడాది ఫలితాలు ఎలా ఉన్నాయి?

జ: గతేడాది మా పాఠశాలలో 9.2 జీపీఏ గ్రేడును ముగ్గురు విద్యార్థులు సాధించి మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రతీ విద్యార్థికి పోషకాహారం, మెనూ ప్రకారం భోజనం అందిస్తూ ఉన్నత విద్యా ప్రమాణాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.

- లింగాల ఘణపురం

ఈ నీరు తాగేదెలా..!

● కుందారంలో కొరవడిన పారిశుధ్యం ● కలుషితజలాలు సరఫరా అవుతున్నా పట్టించుకోని అధికారులు



గేట్‌వాల్వ్ లీకై కలుషితమవుతున్న తాగునీరు



పాఠశాల పక్కనే గడ్డిమొక్కలు పెరిగి అపరిశుభ్రంగా ఉన్న వీధి

లింగాలఘణపురం: మండలంలోని కుందారం గ్రామంలో పారిశుధ్యం కొరవడింది. రెండు మూడు రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా గ్రామంలో అపరిశుభ్రత వాతావరణం నెలకొంది. సీసీరోడ్లు లేని వీధుల్లో గడ్డిమొక్కలు ఇష్టారాజ్యంగా పెరిగిపోయి దోమలకు ఆవాసప్రాంతాలుగా మారాయి. మురుగుకాల్వల్లో చెత్తాచెదారం పెరిగిపోయి దుర్గంధభరితంగా దర్శన మిస్తున్నాయి. అయినప్పటికీ పంచాయతీ అధికారులు ఎక్కడ కూడా బ్లీచింగ్ చేయకపోవడం పట్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. బానాజీపేట- పాలకుర్తి రోడ్డు జంక్షన్ వద్ద పదిరోజులగా గేట్‌వాల్వు పాడైపోయింది. దీంతో అక్కడ తాగునీరు పూర్తిగా కలుషితమవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది తాత్కాలిక మరమ్మతులు చేపట్టినా అది పూర్తిస్థాయిలో బాగుకాకపోవడం వల్ల తాగునీరు మురుగు నీరు అంతా ఒక్కటిగా చేరి సరఫరా అవుతున్నాయి. అయినప్పటికీ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కనీసం తమకేమీ సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తూ ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని గ్రామంలో పారిశుధ్య చర్యలతో పాటుగా తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పదిరోజులుగా మురికినీళ్లే గతి : రాగల్ల కొమురయ్య



పదిరోజులగా గేట్ వాల్వు లీకై తాగునీరంతా కలుషితమైపోతుంది. కానీ అవే తాగవలసి వస్తోంది. గ్రామపంచాయతీ సిబ్బంది లీకేజీలకు నామమాత్రంగా రిపేర్ చేసి వదిలేశారు. కానీ పూర్తిగా మరమ్మతులు చేయకపోవడంతో నీరుకాలుష్యం అవుతుంది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి గ్రామంలో తాగునీరు మురికినీటితో కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకొని. లీకేజీలకు మరమ్మతులు చేయాలి.

దోమలు విపరీతంగా ఉన్నాయి : ఓరుగంటి సోమయ్య



గ్రామంలో బురద గుంటలు, పిచ్చిమొక్కలు ఎక్కువగా పెరిగిపోవడంతో దోమలు విపరీతంగా ఉండి బతకనివ్వడం లేదు. రాత్రిపూట దోమల బాధ భరించలేక నిద్ర కూడా పట్టడంలేదు. దోమలమందు కొట్టాలి. సీసీరోడ్లు లేని వీధుల్లో తిరగాలంటే ఎక్కడ జారిపడిపోతామనే భయమెతుంది. వెంటనే సీసీ రోడ్లు నిర్మించాలి.

‘సెప్టెంబర్1న విద్రోహదినంగా పాటించాలి’

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్1న ఉపాధ్యాయులందరూ విద్రోహ దినంగా పాటించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపునిచ్చింది. బుధవారం కమిటీనేతలు టి.సుదర్శనం, సురేందర్‌రెడ్డి, ఎ.సతీష్, నాగార్జునరావు, మురళీధర్, వై.రమేశ్, సుధాకర్, పి.రామకృష్ణ, సిరాజుద్దీన్, పూర్ణచందర్ మాట్లాడారు. రాష్ట్రంలో లక్షన్నర మంది ఉద్యోగుల కుటుంబాల భద్రతను ఆగమ్యగోచరంగా చేస్తున్న సీపీఎస్‌ను రద్దు చేయాలన్నారు. రెండోదశ పోరాటంలో భాగంగా 1న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు.



మహాధర్నా పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘం నేతలు

నేడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

బచ్చన్నపేట: మండలకేంద్రంలోని ఎస్సీ హాస్టల్ భవనంలో గురువారం లయన్స్ క్లబ్ బచ్చన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు మండలాధ్యక్షుడు ఇ.ప్రతాప్‌రెడ్డి తెలిపారు. 18 నుంచి 55 సంవత్సరాలు కలిగిన ఆరోగ్యవంతులైన వారు రక్తదానం చేయవచ్చన్నారు. రక్తదానం చేసే ప్రభుత్వ ఉద్యోగులకు ఓడీ సౌకర్యం ఉంటుందన్నారు. సమావేశంలో రాజేశ్వర్, మధన్, మల్లయ్య, సభ్యులు పాల్గొన్నారు.

కట్కూరు హైస్కూల్‌లో మట్టివినాయక విగ్రహాల తయారీ

బచ్చన్నపేట : మండలంలోని కట్కూరు గ్రామంలో బుధవారం మట్టివిగ్రహాల తయారీని విద్యార్థులు చేపట్టారు. వినాయకచవితి సందర్భంగా భక్తులకు వెయ్యి మట్టివిగ్రహాలు అందించాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని ప్రారంభించగా, మొదటి రోజు 300 విగ్రహాలు తయారు చేసినట్లు వివరించారు. ఆరు సంవత్సరాలుగా పాఠశాలలో విగ్రహాలు తయారు చేసి చేర్యాల, బచ్చన్నపేట, కట్కూరులలో పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్‌కుమార్, విగ్రహాల తయారీ ఇన్‌చార్జి గంగం దామోదర్‌రెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం తయారుచేసిన వాటిని చేర్యాలలో 25న ఉదయం 8 గంటల నుంచి పంపిణీ చేస్తామన్నారు.



మట్టి గణపతి విగ్రహాలను తయారు చేస్తున్న విద్యార్థులు

‘మట్టి వినాయకులనే పూజించాలి’

బచ్చన్నపేట : వాతావరణ, నీటి కాలుష్యాన్ని నివారించేందుకు వినాయక పూజలో మట్టి ప్రతిమలనే వినియోగించుకోవాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు పి. చంద్రశేఖర్‌రావు సూచించారు. మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏడాది ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడకం ఎక్కువవుతుందన్నారు. ప్రతీ ఒక్కరు పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలన్నారు.

ఎస్సైకి ఘన సన్మానం

చిలుపూర్: పంద్రాగస్టు వేడుకల సందర్భంగా ఉత్తమ పోలీసు అధికారి అవార్డు అందుకున్న ఎస్సై ఎం. కరుణాకర్‌ను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. బుధవారం గడ్డమీది సురేష్, తౌటి సునీల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇలాంటి అత్యుత్తమ అవార్డులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు.

రేగులకు ‘స్వచ్ఛభారత్’ నిధులు మంజూరు

కొడకండ్ల: మండలంలోని రేగుల గ్రామంలో స్వచ్ఛభారత్ మిషన్ పథకంలో భాగంగా నిర్మించిన మరుగుదొడ్ల లబ్ధిదారులు 283 మందికి 14 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఏపీవో నరిగె కుమారస్వామిగౌడ్ తెలిపారు. గ్రామంలో బుధవారం మొదటివిడతగా ఆయన 10 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మిగతా లబ్ధిదారులకు త్వరలో చెక్కులు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.సోమయ్య తదితరులున్నారు.

కాంగ్రెస్‌లోకి చేరికలు

పాలకుర్తి: మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన టీఆర్ఎస్, టీడీపీ కార్యకర్తలు బుధవారం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌లో చేరిన వారిని అన్నివిధాలుగా ఆదుకుంటానన్నారు. టీఆర్ఎస్, టీడీపీ పార్టీల నుంచి 20 మంది కాంగ్రెస్‌లో చేరారన్నారు. కార్యక్రమంలో మల్లారెడ్డి, అశోక్, సత్యనారాయణ, జల్గం కుమార్, పోగు శ్రీనివాస్ తదితరులున్నారు.

‘వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి’

జనగామ టౌన్: వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్ ఆరు నెలలు గడిచిన స్పందించడం లేదని డైరెక్ట్ రిక్రూట్ వీఆర్‌ఏల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబాల శ్రీధర్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు రాఘవరెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 24న హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో జరిగిన సమావేశంలో వీఆర్‌ఏలకు పదోన్నతులు కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. తమ ప్రభుత్వం వీఆర్‌ఏలకు అన్ని విధాల న్యాయం చేస్తుందని చెప్పినప్పటికీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఐల మల్లేష్, జయశ్రీ తదితరులున్నారు.

గుడుంబా మానేసిన కుటుంబాలకు రుణాలు మంజూరు

నర్మెట: గ్రామాల్లో గుడుంబా క్రయవిక్రయాలు మానేసిన కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుందని ఎక్సైజ్ ఎస్సై సుధీర్‌కుమార్ అన్నారు. గతంలో గుడుంబా విక్రయాలు జరిపిన మండలంలోని అమ్మాపురానికి చెందిన బొలుగం విజయలక్ష్మిని బుధవారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈసందర్భంగా ఎస్సై సుధీర్‌కుమార్ మాట్లాడుతూ గుడుంబా ప్రభావిత వ్యక్తుల పునరావాస పథకం కింద విజయలక్ష్మికి ప్రభుత్వం రూ. 2 లక్షలు రుణం అందించనున్నట్లు తెలిపారు. ఆమెను మూడు సంవత్సరాలకు, రూ. లక్ష విలువ గల పూచికత్తుతో బైండోవర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అనిల్, ఎక్సైజ్ సిబ్బంది లింగస్వామి, రాజిరెడ్డి, హరినాథ్ తదితరులున్నారు.



విజయలక్ష్మిని బైండోవర్ చేస్తున్న ఎక్సైజ్ ఎస్సై



స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గణేశ్ మట్టి విగ్రహాల పంపిణీ



మట్టి విగ్రహాలతో సంఘాల ప్రతినిధులు

జనగామ కల్చరల్: వినాయకచవితి పర్వదినం, నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణకు స్వచ్ఛంద సంస్థలు నడుం కట్టాయి. ఈ మేరకు జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు, వైశ్య సంఘం, ఆవోపా, వాసవి క్లబ్, లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో వినాయకుడి మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తామని వైశ్యసంఘం, లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ తెలిపారు. బుధవారం జిల్లాకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైల్వేస్టేషన్ సమీపంలోని వైశ్యభవన్‌లో 1000 విగ్రహాలను పంపిణీకి సిద్ధం చేశామన్నారు. వినాయక మట్టి విగ్రహాలు కావాలనుకునేవారు శుక్రవారం ఉదయం 7 గంటలకు టోకెన్లు తీసుకోవాలన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బెజగం భిక్షపతి, కాచం సురేశ్, బెల్దె అంజయ్య, శర్విరాల ఉపేందర్, సరాబు వీరన్న, హరీష్, వెంకన్న, చందు, రామిని శివుడు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ఉమ్మడి మండల కమిటీల ఎన్నిక

స్టేషన్‌ఘన్‌పూర్: టీపీటీఎఫ్ స్టేషన్‌ఘన్‌పూర్, చిలుపూర్ మండలాల నూతన కమిటీలను బుధవారం ఎన్నుకున్నారు. స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన మండల శాఖ సర్వసభ్యసమావేశం వై.ఫాతిమారాణి అధ్యక్షతన జరిగింది. జిల్లా అధ్యక్షుడు ఎస్.కుమారస్వామి ఆధ్వర్యంలో నూతనకమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా వై.ఫాతిమారాణి, ఉపాధ్యక్షుడిగా వి.మురళీధర్, మహిళా ఉపాధ్యక్షురాలిగా పి.రమాదేవి, ప్రధానకార్యదర్శిగా ఎమ్డీఅమీర్, కార్యదర్శిగా డి.రాజిరెడ్డి, మహిళకార్యదర్శిగా ఎన్.పద్మ, ఎస్.సరోజ, జిల్లా కౌన్సెలర్‌గా ఇ.ఇంద్రసేనారెడ్డి, ఎమ్డీ హసీన్, కార్యవర్గసభ్యులుగా ఎం.రవీందర్, ఎం.సునీత, ఎల్ఆర్ అనిత ఎన్నికయ్యారు.

చిలుపూర్ మండల కమిటీ

చిలుపూర్ మండల అధ్యక్షుడిగా వి.కొంరెల్లి, ప్రధానకార్యదర్శిగా జి.నాగభూషణం, ఉపాధ్యక్షుడిగా ఎమ్డీ.అబ్దుల్‌సత్తార్, మహిళ ఉపాధ్యక్షురాలిగా జి.శ్రీదేవి, కార్యదర్శులుగా బి.శ్రీరాములు, ఎం.జెన్నయ్య, మహిళకార్యదర్శిగా ఎల్.శైలజ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ హాజరయ్యారు.

'ఉపాధి బకాయిలు పోస్టాఫీస్‌ల్లోనే ఇవ్వాలి'

జనగామ, ఆంధ్రజ్యోతి: జిల్లావ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ బకాయిలను బ్యాంక్‌ల ద్వారా కాకుండా కూలీలకు పోస్టాఫీస్‌ల ద్వారానే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయకార్మికసంఘం జిల్లాకార్యదర్శి ఎదునూరి వెంకట్రాజం కోరారు. జిల్లాకేంద్రంలోని సంఘం కార్యాలయంలో బుధవారం జరిగిన జిల్లాకమిటీ సమావేశానికి అధ్యక్షుడు ఉపేందర్ అధ్యక్షత వహించగా వెంకట్రాజం పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే గ్రామాలలో పోస్టాఫీస్‌లలో పేస్లిప్‌లు రాక ఇబ్బందులు పడుతుండగా పోస్టాఫీస్ ద్వారా చెల్లింపులు నిలిపివేసి బ్యాంక్‌ల ద్వారా చెల్లించాలనుకోవడం కూలీలను ఇబ్బంది పెట్టడమేనన్నారు. గ్రామీణ పేద ప్రజలు బ్యాంక్‌లకు వెళ్లి కూలీ డబ్బులు తెచ్చుకోవడం వ్యయప్రయాసలకు గురిచేస్తుందన్నారు. సమావేశంలో యూ.రవి, రమేష్, సత్యనారాయణ, అంజయ్య, మహబూబ్, కుమార్, అనిత, రాజు, మల్లయ్య, కిష్టయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

'డిప్యూటేషన్‌ను తక్షణమే రద్దు చేయాలి'

చిలుపూర్: మండలంలోని వంగాలపల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు మాధవి డిప్యూటేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని సర్పంచ్ భూక్య సుధాకర్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం పాఠశాలను సందర్శించిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఏడు సవత్సరాలుగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు మాధవిని విద్యాశాఖ అధికారులు ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని మరో పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపడం సమంజసం కాదన్నారు. సమావేశంలో ఉపసర్పంచ్ అరూరి సుధాకర్, కుమార్, గోరేమియా, మహబూబ్ అలీ, మనోహర్, నవీన్, సునీల్, రాజు, చంటి, రజియా, హసీనా తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సెర్ప్ ఉద్యోగుల ధర్నా

జనగామ టౌన్: న్యాయమైన తమ డిమాండ్లు పరిష్కరించాలని సెర్ప్(గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ) ఉద్యోగులు చేస్తున్న సమ్మె బుధవారం 8వ రోజు కొనసాగించారు. జిల్లా కేంద్రంలోని డీఆర్‌డీఏ కార్యాలయం ఎదుట ఉద్యోగులు ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి సత్వరం చర్యలు చేపట్టాలన్నారు. ఆందోళనలో వెంకటేశ్వర్లు, రంజిత్, రజిత, అరుణ, రవీందర్, మంజుల, పద్మ, రామనర్సయ్య, కుమార్, ఎం. పద్మ, లక్ష్మీ పాల్గొన్నారు. అనంతరం డీఆర్‌డీఏ పీడీకి వినతిపత్రం అందించారు.

ఈసీకి ఘనంగా సన్మానం

జఫర్‌గడ్: జఫర్‌గడ్ ఈజీఎస్ ఈసీ(ఇంజనీరింగ్ కన్సల్టెంట్) సింగపురం కిరణ్ కుమార్ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఉత్తమ ఈసీగా అవార్డు అందుకున్నందున బుధవారం ఫీల్డ్‌అసిస్టెంట్లు సన్మానించారు. ఈ సందర్భంగా ఈజీఎస్ ఏపీవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కిరణ్‌కుమార్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఏలు స్వరూప, యాకయ్య, రజియా తదితరులున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.



మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.




వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



పస్రాలో శిశువు లభ్యం

గోవిందరావుపేట(జయశంకర్ జిల్లా): అప్పుడే పుట్టిన శిశువు(ఆడపిల్ల)ను గుర్తుతెలియని వ్యక్తులు ఆటోలో వదిలివెళ్లిన ఘటన గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామంలో బుధవారం తెల్లవారుజామున జరిగింది. పస్రాకు చెందిన భూక్యా సారయ్య టాటామ్యాజిక్ వాహనం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి తన ఇంటి ఎదురుగా వాహనాన్ని నిలిపాడు. బుధవారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో శిశువు ఏడుపు వినిపించడంతో దారి వెంట వెళ్లేవారు టాటా మ్యాజిక్ వాహనంలో చూడగా శిశువు ఏడుస్తూ కనిపించింది. దీంతో సారయ్యకు తెలుపగా పోలీసులకు సమాచారం చేరవేశారు.పాప ఒంటిపై రక్తపుమరకలు ఉండటాన్ని చూస్తే అర్ధరాత్రి దాటిన తర్వాత పుట్టినట్లు స్పష్టమవుతోంది. ఈ విషయంతెలుసుకున్న పస్రా ఎస్సై మహేంద్రకుమార్ అక్కడికి చేరుకుని పాపను అంగన్‌వాడీ కార్యకర్త పద్మకు అప్పగించారు. స్థానిక ప్రైవేటు ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించిన తర్వాత వరంగల్‌లోని శిశుగృహానికి పాపను తరలించారు.

దమ్ముంటే ప్రాజెక్టుల రీడిజైన్‌పై చర్చకు రావాలి

మోసకారి సీఎంగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతాడు

కేసీఆర్‌కు అవార్డు.. గిట్టుబాటు ధర అడిగిన రైతులకేమో సంకెళ్లా?

టీపీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య



సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య

వరంగల్ సిటీ : ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దమ్ముంటే రాష్ట్రంలోనిసాగునీటి ప్రాజెక్టుల రీడిజైన్‌పై బహిరంగ చర్చకు రావాలని టీపీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య సవాల్ విసిరారు. కాంగ్రెస్ హయంలో చేపట్టిన ప్రాజెక్టులను దురుద్ధేశంగా నిలిపివేసి వాటినే రీడిజైన్ పేరుతో వేల కోట్ల అంచనాలు పెంచిన ముఖ్యమంత్రి చర్చకు వస్తే నిజాలు నిగ్గు తేలుతాయన్నారు. హన్మకొండలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొన్నాల లక్ష్మయ్య మాట్లాడారు.మోసాలు, అక్రమాలకు పాల్పడడంతో కేసీఆర్‌ను మించిన వారు లేరని ఆరోపించారు. మిషన్ భగీరథలో చోటుచేసుకున్న అక్రమాలపై విచారణ జరిపించాలని పొన్నాల డిమాండ్ చేశారు.

అక్రమాలను ప్రశ్నిస్తే ప్రతిపక్షాల గొంతు నులిమేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాల ప్రకటనలే తప్ప ఉద్యోగాల కల్పన లేదని మండిపడ్డారు. ఆర్టీసీలో 2013లో కాంగ్రెస్ హయంలో జరిగిన 26వేల ఉద్యోగాల క్రమబద్ధీకరణను తమ ప్రభుత్వం ఘనతగా చెప్పుకోవడంలోనే కేసీఆర్ మోసకారి అనేది తేటతెల్లం అయిందని పొన్నాల ఆరోపించారు. ఆర్టీసీలో వేలల్లో ఉద్యోగాలు భర్తీ చేశామని, ఆగస్టు 15 వేడుకల ప్రసంగంలో సీఎం కేసీఆర్ ప్రకటించిన దానిలో నిజాలే లేవన్నారు. ఈ స్థాయిలో గతంలో ఏ సీఎం అబద్దాలుపలకలేదని, తెలంగాణ చరిత్రలోఅబద్దాల సీఎంగా కేసీఆర్ నిలుస్తారని విమర్శించారు. రాజ బహదూర్ వెంకట్రాంరెడ్డి తెలంగాణ పోలీసు అకాడమీగా గతంలోనే నమోదు జరిగితే వాస్తవాలను వక్రీకరిస్తూ ఆ పేరు మార్పిడి తమ ఘనతగానే సీఎం చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు.

రైతులకు సంకెళ్లా..?

ఒక్క ఎకరంలో సాగుతో కోటి రూపాయల సంపాదన కేసీఆర్‌కే సాధ్యమైందని పొన్నాల లక్ష్మయ్య ఎద్దేవా చేశారు. నాలుగేళ్ల నాటి వ్యవసాయం చేసే ఫొటోను పెట్టి కేసీఆర్ కీర్తి పొందడం విచారకరమన్నారు. ఇందుకు కేసీఆర్‌కు వ్యవసాయనాయకత్వ పురస్కారం లభించడం మరింత విడ్డూరంగాఉందన్నారు. సీఎం కేసీఆర్‌కు పురస్కారాలు... గిట్టుబాటు ధరలు అడిగిన రైతులకేమో సంకెళ్లా..? అని పొన్నాల ధ్వజమెత్తారు. రైతులు ఆత్మహత్యలకు గురయ్యారు... వడ్డీ మాఫీ జరగలేదు... విత్తన కంపెనీలచే మోసపోయారు... వీటన్నింటికి ప్రతిఫలమా కేసీఆర్‌కు పురస్కారం అని పొన్నాల లక్ష్మయ్య విరుచుకుపడ్డారు.

మంత్రి కేటీఆర్ కూడా తండ్రికి తగ్గట్టుగా అబద్దాలలో ఘనుడని పొన్నాల ఆరోపించారు. గత పాలకుల వల్ల తెలంగాణ అభివృద్ధి కాలేదంటున్న మంత్రి కేటీఆర్ హైదరాబాద్‌లో రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, ఔటర్ రింగ్ రోడ్డు, మెట్రో రైల్వే ప్రాజెక్టు, ఐటీ రంగంలో హైదరాబాద్ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందడం వంటివి ఎవరి హయంలో జరిగాయో తెలుసుకోవాలన్నారు. అలాగే ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నిలుపుకోలేని టీఆర్ఎస్‌ను ప్రజలు భూస్థాపితం చేయడం ఖాయమని పొన్నాల లక్ష్మయ్య అన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏదీ? : గండ్ర

వరంగల్ మహానగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్న సీఎం కేసీఆర్ మాట ఏమైందని మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ హయంలో మాస్టర్ ప్లాన్ రూపొందిస్తే టీఆర్ఎస్ సర్కార్ దానిని ఆమోదించకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ కాంగ్రెస్ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, టీపీసీసీ కార్యదర్శి నమిండ్ల శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్, ఈవీ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే భువనగిరి ఆరోగ్యం, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాక్షికంగా కూలిన రామప్ప పరివార శివాలయం



కూలిన శివాలయం

వెంకటాపురం(రామప్ప): జయశంకర్ జిల్లా వెంకటాపురం మండలం పాలంపేట గ్రామంలోని సుప్రసిద్ధ రామప్ప దేవాలయం సమీపంలో ఉన్న పరివార శివాలయం బుధవారం పాక్షికంగా కూలిపోయింది. ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని పూర్తిగా విస్మరించడంతో చెట్లు, పుట్టలు పెరిగిపోవడంతో ఒకవైపు వంగి ఉంది. పురావస్తుశాఖ నిర్లక్ష్యం వల్ల ఆలయం కూలిపోయిందని స్థానికులు అంటున్నారు. భారీ వృక్షాలను తొలగించినట్లయితే ఆలయంలో పూజలు జరిగే పరిస్థితి ఉండేదని చెప్పారు. గతంలో ఆలయంలోని శివలింగాన్ని గుప్తనిధుల వేటలో భాగంగా పూర్తిగా తవ్వి పక్కన పడేశారన్నారు. కొన్ని రోజుల క్రితం రామప్ప తూర్పు ప్రాకారం(ప్రహరీ) కూలిపోగా పరివార ఆలయాల పరిస్థితి కూడా అదేవిధంగా మారుతోంది. యునెస్కో గుర్తింపు కోసం నివేదిక పంపిన నేపథ్యంలో పరివార ఆలయాల రక్షణకు పురావస్తు శాఖ అధికారులు మరిన్ని చర్యలు తీసుకోవాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.

జంగాకు మరో అవకాశం

31 వరకు కొనసాగిస్తూ హైకోర్టు ఉత్తర్వులు

రద్దుపై ట్రిబ్యునల్‌ను ఆశ్రయించే అవకాశం కల్పించిన కోర్టు

ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన ప్రశాంత్ జీవన్ పాటిల్

హన్మకొండ టౌన్ : జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ జంగా రాఘవరెడ్డికి పదవిలో కొనసాగేందుకు మరో అవకాశం లభించింది. హైకోర్టు బుధవారం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు జంగా రాఘవరెడ్డి పాలకవర్గం ఈనెల 31 వరకు పదవిలో కొనసాగనుంది. కాగా, గత నెల మొదటి వారంలో డీసీసీబీ పాలకవర్గాన్ని ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని నోటీసులు జారీచేసిన రాష్ట్ర సహకార శాఖ రిజిస్ట్రార్ 19 వరకు ఆరోపణలపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు.ఈనోటీసులను సవాల్ చేస్తూ జంగా రాఘవరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. గత జూలై 20న జంగాకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన హైకోర్టు ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు వారం రోజులు గడువు ఇచ్చి అనంతరం పది రోజుల తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు తెలిసింది. ఈ ఉత్తర్వులు రెండు రోజుల ముందు వరకు కూడా పాలకవర్గానికి అందలేదని అధికారిక సమాచారం.

ఈలోగా ఈ నెల 16న పాలకవర్గాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తమకు గత నెల 20న ఇచ్చిన కోర్టు ఉత్తర్వులు అందలేదని, తమపై వచ్చిన ఆరోపణలకు వివరణ ఇవ్వకుండానే రద్దు చేయడం సరికాదని జంగా రాఘవరెడ్డి మంగళవారం హైకోర్టును మరోసారి ఆశ్రయించారు. జంగా ఫిర్యాదును స్వీకరించిన కోర్టు ఈ నెల 31 వరకు కొనసాగే అవకాశం కల్పించడంతో పాటు పాలక వర్గాన్ని రద్దు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులపై కోఆపరేటివ్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించేందుకు అవకాశం కల్పించింది. ఈ విషయాన్ని జంగా ఒక ప్రకటనలో ధృవీకరించారు.

బాధ్యతలు తీసుకున్న రూరల్ కలెక్టర్..

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రత్యేక అధికారిగా వరంగల్ రూరల్ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ బుధవారం అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ నెల 16న డీసీసీబీ పాలకవర్గాన్ని రద్దు చేసిన ప్రభుత్వం ప్రత్యేక అధికారిగా ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రద్దు ఉత్తర్వులు ఎప్పటి నుంచి అమలులోకి వస్తాయనే విషయమై స్పష్టత ఇవ్వలేదు. అయినప్పటికి బుధవారం కలెక్టర్ బాధ్యతలు చేపట్టడం విశేషం. వారం రోజుల అనంతరం రద్దు ఉత్తర్వులు అమలయ్యే అవకాశం ఉంటుందని ప్రచారం సాగుతున్న క్రమంలో జంగా రాఘవరెడ్డి పాలకవర్గానికి ఈ నెల 31 వరకు కొనసాగే అవకాశం లభించడం, ఈ క్రమంలోనే కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ బాధ్యతలు చేపట్టడం చర్చనీయాంశమైంది. ఈ విషయమై శాఖ అధికారులను వివరణ కోరగా పాలకవర్గాన్ని కొనసాగిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు బ్యాంకుకు చేరలేదని పేర్కొనడం గమనార్హం. జంగా రాఘవరెడ్డికి అవకాశం ఇచ్చినందున ప్రశాంత్ జీవన్ పాటిల్ అదనపు బాధ్యతల్లో కొనసాగుతారా? లేదా? అనే విషయమై గురువారం స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

'బొగత'లో పర్యాటకుల వీరంగం

అటవీశాఖ సిబ్బందిపై దాడి

ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు



పర్యాటకుల దాడిలో గాయపడిన అటవీశాఖ సిబ్బంది

వాజేడ(జయశంకర్‌జిల్లా): వాజేడు మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో గల బొగత జలపాతం వద్ద విధులు నిర్వర్తిస్తున్న అటవీశాఖ సిబ్బంది, ఔట్ సోర్సింగ్ వలంటీర్లపై పర్యాటకులు దాడి చేసిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. వరంగల్ పట్టణానికి చెందిన 20 మంది పర్యాటకులు బొగత జలపాతం అందాలను వీక్షించేందుకు వచ్చారు. ఈ క్రమంలో జలపాతం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు గేట్ వద్ద టికెట్ తీసుకోవాలని, వాహనాల్లో మద్యంబాటిళ్లు ఉండడంతో అటవీశాఖ సిబ్బంది లోపలికి అనుమతించకపోవడంతో వారు దుర్భాషలాడారు. దీంతో ఇరువురు కొంతసేపు ఘర్షణ పడ్డారు. 20 మంది పర్యాటకులు ఎఫ్‌డీవో హుస్సేన్, ఔట్‌సోర్సింగ్ వలంటీర్లు బాలకృష్ణ, అనిల్, శివనాథ్‌లపై చేయి చేసుకున్నారు. దీంతో అటవీశాఖ రేంజర్ వాజేడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్థానిక ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ 20 మంది పర్యాటకులను స్టేషన్‌కు పిలిపించి వారిలో దాడి చేసిన ఆరుగురికి బ్రీత్ ఎనలైజన్ పరీక్ష చేశారు. మద్యం సేవించి బొగతకు రావడమే కాకుండాఅక్కడ విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిపై దాడి చేసినట్లు తేలడంతో ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా, కొంతకాలంగా జలపాతం వద్ద పర్యాటకులు విధులు నిర్వర్తిస్నున్న సిబ్బందిపై దాడులు చేయడం పరిపాటిగా మారింది. మద్యం లోపలికి అనుమతించడం లేదని, తమకు కొంతమంది అధికారులు తెలుసంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని అటవీశాఖ సిబ్బంది వాపోతున్నారు. ఇప్పటికైనా జలపాతం వద్ద పటిష్ట రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మేడారంలో వనదేవతలకు ప్రత్యేక పూజలు


కన్నెపల్లిలో పూజా సామగ్రిని శుద్ధి చేస్తున్న ప్రధాన పూజారి కాక సారయ్య


తాడ్వాయి(జయశంకర్ జిల్లా) : తాడ్వాయి మండలం మేడారం గ్రామంలోని సమ్మక్క-సారలమ్మ దేవతలకు కన్నెపల్లిలో కాక వంశీయులు, మేడారంలో సిద్దబోయిన వంశీయులు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. గత బుధ, గురువారాల్లో మగ కార్తెను పురస్కరించుకుని ఆదివాసీలసంప్రదాయం ప్రకారం పొట్ట పండుగను నిర్వహించారు. దీనిని పురస్కరించుకుని తిరుగువారం పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. కన్నెపల్లిలో సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య దేవతల వస్తువులను శుభ్రపరిచి పసుపు కుంకుమ అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మేడారంలోని సమ్మక్క దేవాలయంలో ప్రధాన పూజారి సిద్దబోయిన మునీందర్, పూజారులు కొక్కెర కృష్ణయ్య, మల్లెల ముత్తయ్య, సిద్దబోయిన లక్ష్మణ్‌రావు, సమ్మయ్య, వసంతరావు అమ్మవారి ప్రతిమలకు పసుపు కుంకుమలు అలంకరించి డోలు వాయిద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తిరుగువారం పండుగను ఘనంగా జరుపుకున్నారు. దీంతో ఆయా వంశస్థులు దేవతలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

వేధింపులకు పాల్పడిన హాస్టల్ కుక్ అరెస్టు

గార్ల(మహబూబాబాద్ జిల్లా) : బయ్యారం మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర హాస్టల్‌లో ఓ బాలుడిని లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్న కుక్‌ను బుధవారం అరెస్టు చేశారు. బయ్యారంలోని ఎస్టీ బాలుర హాస్టల్‌లో కాంట్రాక్ట్ కుక్‌గా పనిచేస్తున్న సూర్నపాక రాము అదే హాస్టల్‌లో ఏడో తరగతి చదువుతున్న బాలుడిని కొంతకాలంగా లైంగికంగా వేధిస్తున్నాడు. కుక్ రాము చేస్తున్న వెకిలిచేష్టలకు బయపడిన బాలుడు విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పాడు. దీంతో బాలుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా రాముపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు బయ్యారం ఇన్‌చార్జి సీఐ రాజయ్య తెలిపారు.

అక్షర వాచస్పతి స్మరణలో..

● నేడు దాశరథి రంగాచార్య జయంతి ● వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు ● ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్



చిన్నగూడూరు/గార్ల (మహబూబాబాద్ జిల్లా) : అక్షర వాచస్పతి.. ఆధ్యాత్మిక మార్క్సిస్టు.. జాగిర్దారీ వ్యవస్థపై గళమెత్తిన మగధీరుడు.. తెలంగాణ సాయుధ పోరాటయోధుడు.. ఇలా ఎన్నెన్ని భిన్న విభిన్న విశేషణాలను వినియోగించినా.. అవన్నీ అమరేది ఒకే ఒక్కరికి! తెలంగాణ జనజీవనంపై చెరగని ముద్రవేసిన ఆ మహాకవే మన దాశరథి రంగాచార్య. ఓ వైపు తుపాకీ పట్టి రజాకార్లపై పోరు సలుపుతూనే.. మరోవైపు పురాణేతిహాసాలు చేతపట్టి ఆధ్యాత్మిక తత్వ పరిశీలకుడి గాను మారారాయన. ఈ రెండింటినీ సమపాళ్లలో పుణికిపుచ్చుకున్న వైవిధ్యభరిత వ్యక్తిత్వం ఆయనది. 1928 ఆగస్టు 24న ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరులో వెంకటచార్యులు-వెంకటమ్మ దంపతులకు రంగాచార్య జన్మించారు. గురువారం ఆయన జయంతినిఘనంగా జరుపుకునేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా సాహితీప్రియులు, తెలంగాణవాదులు ఏర్పాట్లుచేశారు. రంగాచార్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఈవిషయం సర్కారు పెద్దలకు వినిపించేలా గళం విప్పాల్సిన బాధ్యత సాహితీవేత్తలు, తెలంగాణవాదులు, సాహితీ సంఘాలపై ఉంది.

గార్ల జగీర్దార్‌లోనే ఉద్యమ ప్రస్థానం

దాశరథి రంగాచార్య ప్రత్యక్ష ఉద్యమానికి ప్రప్రథమంగా నాంది పలికింది గార్ల జాగిర్దార్ సంస్థానంలోనే. చిన్నగూడూరు నాటి గార్ల సంస్థానం పరిధిలో ఉండేది. రంగాచార్య తన సోదరుడు కృష్ణమాచార్యతో కలిసి సుమారు దశాబ్దాన్నర కాలం గార్లలో జీవించారు. 15వ ఏటనే నిజాం ప్రభుత్వం రంగాచారిని అరెస్టు చేసి జైలులో పెట్టింది. పోలీసు నిర్బంధం నుంచి తప్పించుకున్న ఆయన 1948 పోలీసు చర్య వరకు అజ్ఞాతంలో గడుపుతూ నిజాం ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. ఎన్నో రచనలు చేశారు.

వేదనాయకపురం భూస్వాములపై పోరు

గార్ల తహసీల్దార్ నూరుద్దిన్‌షాకు విశ్వాసపాత్రుడైన బిషఫ్ అజరయ్యపై దాశరథి రంగాచార్య తొలి పోరుసలిపారు. వేదనాయకపురం బిషఫ్ అజరయ్యకు వేలాది ఎకరాల భూమి ఉండేది. ఆ భూముల్లో అరకలు కట్టించి తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిన ధీరుడు రంగాచార్య. ఈ ఘటనను సవాల్‌గా తీసుకున్న నిజాం ప్రభుత్వం తెలంగాణ సాయుధ గెరిల్లా సైన్యంపై మూకుమ్మడి దాడి చేసి బయ్యారం అటవీ ప్రాంతంలోని సుద్దరేవు వద్ద ఎన్‌కౌంటర్‌కు పాల్పడింది. నిజాం నవాబులకు పెనుసవాల్ విసిరిన పోరాట యోధుడిగానూ దాశరథి రంగాచార్య పేరెన్నిక గన్నారు.

గంగదేవిపల్లిని సందర్శించిన 14వ ఆర్థిక సంఘం పరిశీలకులు

గీసుగొండ(వరంగల్ రూరల్ జిల్లా) : గీసుగొండ మండలంలోని జాతీయ ఆదర్శ గ్రామమైన గందేవిపల్లిని 14వ ఆర్థిక సంఘం కేంద్ర పరిశీలకులు ప్రదోష్‌శర్మ, తాఖీర్‌ఖాన్, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సుబ్రమణ్యస్వామి, కిషన్‌సింగ్ బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా 2015 నుంచి 2017 వరకు గ్రామంలో ఆర్థిక సంఘం నిధులను ఖర్చు చేసిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. కాగా, సంఘం నిధులతో గందేవిపల్లిలో నీటి సరఫరా, శానిటేషన్ కార్యక్రమాలను చేపట్టినట్లు సర్పంచ్ ఇట్ల శాంతి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కూసం రాజమౌళి కేంద్ర పరిశీలకులకు వివరించారు. అనంతరం వారు ట్రైయినింగ్ సెంటర్‌ను, ఈజీఎస్ పనులను, ఓడీఎఫ్‌ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి డీపీవో అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో సాయిచరణ్, ఈవోపీఆర్డీ రవీంద్రారెడ్డి, కార్యదర్శి విమల, కూచన ప్రకాష్, ఎంసీవో సురేష్, వార్డుసభ్యులు, అభివృద్ధి కమిటీల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఒగ్లాపూర్ జీపీ రికార్డులను పరిశీలన..

దామెర : మండలంలోని ఒగ్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర పంచాయతీ శాఖకు చెందిన ప్రత్యేక బృందం జీపీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో నర్మద,ఈవోపీఆర్డీ వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల విజేతల ఎంపిక

శాయంపేట(వరంగల్ రూరల్ జిల్లా) : తెలంగాణ సామాజిక రచయితల సంఘం ఆధ్వర్యంలో గత నెలలో నిర్వహించిన వ్యాస రచన పోటీలకు సంబంధించి విజేతలను ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు గడీల సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల రాజేశం, సహ అధ్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డిలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'తెలంగాణ రాష్ట్రం నాడు..నేడు..రేపు' అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించగా, అధిక సంఖ్యలో వ్యాసాలు అందినట్లు పేర్కొన్నారు. న్యాయనిర్ణేతల సమక్షంలోపరిశీలించగా, మొదటి బహుమతి తుమ్మల మోహన్ రావు(హైదరాబాద్), ద్వితీయ బహుమతి శివరాత్రి శ్రీనివాస్(వరంగల్ రూరల్), తృతీయ బహుమతి చింతిరెడ్డి రమ్యశ్రీ(భద్రాద్రి కొత్తగూడెం), కన్సోలేషన్ బహుమతులు చిందం రమేష్(కరీంనగర్), కె.మధునయ్య(జయశంకర్ జిల్లా), సిహెచ్.ఆకాంక్ష(జమ్మికుంట)లను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు.విజేతలకు సెప్టెంబర్ 2వ వారంలో హన్మకొండలో నిర్వహించే కార్యక్రమంలో ప్రశంసా పత్రం, శాలువా, మెమోంటోలు అందజేస్తామని పేర్కొన్నారు.

సబ్సిడీ గొర్రెల విక్రయంలో ఐదుగురిపై కేసు

కేసముద్రం(మహబూబాబాద్ జిల్లా) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గొర్రెల పంపిణీ పథకంలో అందజేసిన సబ్సిడీ గొర్రెలను మండలంలోని మహమూద్‌పట్నంలో బుధవారం విక్రయిస్తుండగా కేసముద్రం పోలీసులు పట్టుకున్నారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని మహమూద్‌పట్నం గ్రామానికి చెందిన తొగరి నవీన్, ఐలయ్య, యాకబోయిన వెంకన్నలకు ప్రభుత్వం సబ్సిడీ కింద మూడు గొర్రెల యూనిట్లను మంజూరు చేసింది. ఈ యూనిట్లలోని 60 గొర్రెలను జత రూ.7వేల చొప్పున రూ.2.10లక్షలకు సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి చెందిన శ్రీశైలంకు విక్రయించారు. వీటిని తరలించేందుకు శ్రీశైలం డ్రైవర్ రాజశేఖర్‌ను వెంటబెట్టుకుని టాటా ఏస్ వాహనాన్ని తీసుకువచ్చాడు. గొర్రెలను వాహనంలో ఎక్కించుకుని వెళుతుండగా సమాచారం అందుకున్న పోలీసులు గ్రామ శివారులోని మూడావత్ తండా వద్ద పట్టుకున్నారు. విచారణ అనంతరం గొర్రెలను విక్రయించిన తొగరి నవీన్, ఐలయ్య, యాకబోయిన వెంకన్నతో పాటు కొనుగోలు చేసిన శ్రీశైలం, ఆటోడ్రైవర్ రాజశేఖర్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

భద్రకాళి ఆలయంలో ప్రమాదం




భద్రకాళి ఆలయంలో ధ్వంసమైన వాహనాలు, ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

పూజకు వచ్చిన కారు అదుపుతప్పి..

ఆరుగురు భక్తులకు తీవ్రగాయాలు

మట్టెవాడ(వరంగల్): వరంగల్‌లోని భద్రకాళి ఆలయానికి పూజ కోసం వచ్చిన ఓ కొత్త కారు అదుపుతప్పి భక్తుల పైకి దూసుకెళ్లిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆరుగురు భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. మట్టెవాడ ఎస్ఐ నర్సింహారావు తెలిపిన వివరాల ప్రకారం... హన్మకొండకు చెందిన పరుచూరి శివాజి కొత్తగా కొనుగోలు చేసిన బ్రీజా కారుకు పూజ చేయించేందుకు భద్రకాళి దేవాలయానికి వచ్చాడు. పూజా కార్యక్రమాలు పూర్తిచేసిన తరువాత అర్చకుడు వాహనం స్టార్ట్ చేయమని చెప్పడంతో బ్రేక్‌పై కాలు వేయబోయి ఎక్స్‌లేటర్‌పై వేశాడు.దీంతో కారు అదుపు తప్పి ఆలయ ప్రాంగణంల భక్తుల పైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో అక్కడే మరొక కొత్త కారుతో పూజ కోసం వేచి ఉన్న భూపాలపల్లికి చెందిన ప్రశాంత్ కుటుంబ సభ్యులకు ఆరుగురికి బలమైన గాయాలు కాగా, రెండు ద్విచక్ర వాహనాలు, మరో కొత్త కారు సైతం దెబ్బతింది.

ఈ ప్రమాదంలో గాయపడిన భక్తులు భూపాలపల్లి కృష్ణాకాలనీకి చెందిన ప్రశాంత్, గోపి, వీరన్న, ధారావత్ శౌరిక్(రెండు సంవత్సరాల బాలుడు), ప్రవళికతో పాటు భిక్షాటన చేసే మహిళ చంద్రమ్మను వెంటనే ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నర్సింహారావు తెలిపారు.

కాళేశ్వరాలయ రాజగోపురాన్ని పరిశీలించిన నిట్ ప్రొఫెసర్


ఆలయ రాజగోపురాన్ని పరిశీలిస్తున్న నిపుణుడు

మహదేవపూర్(జయశంకర్ జిల్లా): మహదేవపూర్ మండలంలోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ రాజగోపురంపై మూడు నెలల క్రితం పిడుగు పడి పాక్షికంగా దెబ్బతినగా వరంగల్ ఎన్ఐటీ ప్రొఫెసర్ రామశేషు, గన్నేశ్వర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రాజగోపురం పెద్దగా దెబ్బతినలేదని కేవలం ఆర్నమెంట్ డిజైన్ మాత్రమే దెబ్బతిన్నదని తెలిపారు. దీనిపై నివేదిక తయారు చేసి అధికారులకు ఇస్తానని వెల్లడించారు. శ్రీకాళేశ్వరముక్తీశ్వర స్వామి ఆలయ రాజగోపురానికి బుధవారం సీసీ కెమెరాలను అమర్చారు. ఆలయంలో ఇప్పటికే సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ ఆలయానికి వచ్చే వారిని ఆలయం నుంచి వెళ్లే వారితో పాటు పరిసరాలపై నిఘా ఉండేందుకు ఈ కెమెరాలను అమర్చారు.

తలాక్‌పై సుప్రీంతీర్పు చరిత్రాత్మకం: కొమ్మూరి

జనగామ టౌన్: ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మకమైనదని, ఇది ముస్లిం మహిళల జీవితాలలో వెలుగు నింపుతుందని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. సమానత్వం, స్వేచ్ఛకు విఘాతం కల్గిస్తున్న ట్రిపుల్ తలాక్ ఆచారానికి సుప్రీం తీర్పు చరమగీతం పాడటం అభినందనీయం అన్నారు. సుప్రీంతీర్పు మహిళల ఆత్మగౌరవం, హక్కులు కాపాడటంతో దోహదకారిగా ఉంటుందన్నారు.

సమ్మె విరమించిన పోస్టల్ సిబ్బంది

స్టేషన్‌ఘన్‌పూర్: ఎస్‌పీఎంలతో సమాన వేతనం, పెన్షన్ సౌకర్యం, సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలన్న డిమాండ్లతో జీడీఎస్ (గ్రామీణ డాక్ సేవక్)లు వారం రోజులుగా చేపట్టిన సమ్మె మంగళవారం రాత్రి విరమించారు. దీనితో ఉత్తర ప్రత్యుత్తరాల బట్వాడతో పాటు ఈజీఎస్ కూలీ డబ్బుల చెల్లింపులు, ఆసరా పింఛన్ల పంపిణీ తిరిగి ప్రారంభం కానున్నాయి. నేడో రేపో గ్రామాల్లోని పోస్టాఫీసుల్లో పింఛన్లు అందుకోవచ్చని పింఛనుదారులు ఆనందం వ్యక్తం చేశారు.

జిల్లాలో 76,071 మంది పింఛన్‌దారులు..

జిల్లా వ్యాప్తంగా ఏడు రకాల పింఛన్‌దారులు మొత్తం 76 వేల 71 మంది ఉండగా వారిలో వృద్ధాప్య పింఛన్ దారులు 32,394 మంది. వికలాంగ పింఛన్‌దారులు 11,207 మంది. వితంతు పింఛన్‌దారులు 25,499 మంది. చేనేత కార్మికులు 1,592 మంది. గీత కార్మికులు 3,197 మంది. బీడీ కార్మికులు 1,1781 మంది. వీరితో పాటు యాంటీ వైరల్ థెరిపి పొందే రోగులు 401 మంది ఉన్నారు. వీరికి ప్రతీ నెల రూ. 9 కోట్ల 21 లక్షలు ప్రభుత్వం పంపిణీ చేస్తోంది.

జనగామలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలి

● కేంద్ర కమిషనర్‌కు ఎంపీ బూర నర్సయ్యగౌడ్ వినతిపత్రం

జనగామ టౌన్: జిల్లా కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం స్థాపించాలని భువనగిరి ఎంపీ డాక్టర్ బూరనర్సయ్యగౌడ్ బుధవారం న్యూఢిల్లీలో కేంద్రీయ విద్యాలయం జాతీయ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. కేంద్రీయ విద్యాలయం సంఘటన కమిషనర్ సంతోష్‌కుమార్ మాల్‌ను కలిసి జనగామ ప్రాంత పరిస్థితులు వివరించి, ఈ ప్రాంతంలో కేంద్రీయ విద్యాలయం స్థాపన ఆవశ్యకతను వివరించానని, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని ఎంపీ తెలిపారు. కేంద్రీయ విద్యాలయం జిల్లా కేంద్రంలో ఏర్పాటుకు అన్ని విధాల కృషి చేస్తానన్నారు.

జిల్లాను హరితవనంగా మార్చుకోవాలి

● 'సంకల్పంతో సిద్ధి' సదస్సులో కలెక్టర్ శ్రీదేవసేన



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీదేవసేన

జనగామ టౌన్: జిల్లాలో కేవలం ఒక శాతం అడవులు ఉండటం బాధాకరమని, సంకల్పం, కార్యసిద్ధితో జనగామను హరితవనంగా మార్చాలని కలెక్టర్ శ్రీదేవసేన పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పాల శీతలీకరణ కేంద్రం కాన్ఫరెన్స్‌హాల్‌లో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు 'సంకల్పతో సిద్ధి' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా వ్యవసాయాధికారి వీరునాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రకృతి సంపదను కాపాడుకోవడం కోసం ప్రతీ ఒక్కరు సంకల్పంతో పనిచేయాలన్నారు. రైతులు అర్గానిక్ వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని, సురక్షిత విధానాలతో అభివృద్ధి పథంలో పయనించాలని అన్నారు.

వరంగల్ రీజియన్ వ్యవసాయ శాఖ రీసెర్చ్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రఘురాంరెడ్డి మాట్లాడుతూ అర్గానిక్ వ్యవసాయం, ఆధునిక వ్యవసాయ విధానాలపై రైతుల్లో అవగాహన పెరగాలన్నారు. జిల్లాలో సాగవుతున్న పత్తిపంటపై విచ్చలవిడిగా క్రిమిసంహారక మందులు వాడవద్దన్నారు. ప్రభుత్వ పథకాలు, సస్యరక్షణ పద్ధతుల గురించి వివరించారు. సదస్సులో పలువురు రైతులు మాట్లాడుతూ కోతుల బెడద, అడవి పందులతో పంటలకు నష్టాలు, వ్యవసాయంలో ఇబ్బందుల గురించి వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త జలపతిరెడ్డి, ఏడీఏలు లాల్‌చంద్, రాధిక, మార్కెట్ చైర్‌పర్సన్ బండ పద్మ, మునిసిపల్ చైర్‌పర్సన్ ప్రేమలతారెడ్డి, జడ్పీటీసీ బాల్దె విజయ, ఏవోలు, ఏఈవోలు, ఉత్తమ రైతులు పాల్గొన్నారు. వరంగల్ రూరల్ జిల్లా కేసముద్రం మండలానికి చెందిన రైతు గంట దామోదర్‌రెడ్డి ఆర్గానిక్ వ్యవసాయంలో తన అనుభవాలను తెలిపారు.

ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వని అధికారులు

జిల్లా కేంద్రంలో నిర్వహించిన 'సంకల్ప సిద్ధి' కార్యక్రమానికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. జిల్లాస్థాయి సమావేశానికి అధికారులు తనకు ముందస్తుగా సమాచారం ఇవ్వకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అందుబాటులో ఉండి కూడా సమావేశానికి రాకుండా ఇతర కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు తనతో పాటు జిల్లాలోని ఇతర ఎమ్మెల్యేలకు కూడా సమాచారం ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు.

మునిసిపాలిటీలో మొక్కలు నాటిన కలెక్టర్

జనగామ మునిసిపాలిటీని హరితవనంగా మార్చడంలో అన్నివర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని కలెక్టర్ శ్రీదేవసేన పిలుపునిచ్చారు. 9వ వార్డు పరిధిలో వైస్ చైర్మన్ నాగారపు వెంకట్ ఆధ్వర్యంలో విద్యార్థులు, వార్డు ప్రజలతో కలిసి కలెక్టర్ బుధవారం మొక్కలు నాటారు. హరితహారం విజయవంతంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ ప్రేమలతారెడ్డి, కమిషనర్ టి.ఈశ్వరయ్య, అధికారులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పహాణీల ఆధునీకరణ: జేసీ


ఎమ్మార్వై సురేశ్‌కు సూచనలిస్తున్న జేసీ వనజాదేవి

చిలుపూర్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పహాణీల ఆధునీకరణను సమర్ధవంతంగా నిర్వహించనున్నట్లు జేసీ వనజాదేవి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆమె తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం భూముల విషయంలో పారదర్శకంగా వ్యవహరిస్తోందని అన్నారు. ప్రతీ గ్రామంలో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి గ్రామసభల్లో రైతుల అభిప్రాయాల మేరకే రికార్డులను సవరించాలని సూచించామన్నారు. అనంతరం వెంకటాద్రిపేట గ్రామంలోని ఊట చెరువుకు సంబంధించి గతంలో ప్రభుత్వం రైతుల నుంచి భూములు కొనుగోలు చేసినప్పటికీ దానికి సంబంధించిన రికార్డులను ప్రభుత్వ ఖాతాలో జమ చేయకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. వెంటనే తగు విచారణ జరిపి క్షేత్ర స్థాయిలో రికార్డులను వెల్లడించాలని ఎమ్మార్వై సురేశ్‌కు సూచించారు. కార్యక్రమంలో వీఆర్వోలు రాజేశ్వర్, సదానందం, ప్రేంసాగర్ తదితరులు పాల్గొన్నారు.

పత్తికి తెగులు - రైతుకు దిగులు


ఎండు తెగులుతో వాడిపోతున్న పత్తిని చూపుతున్న రైతు

స్టేషన్‌ఘన్‌పూర్: సిరులు కురుపిస్తుందనుకున్న పత్తికి ఎండు తెగులు సోకడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. గత ఏడాది పత్తికి మంచి ధర పలకడంతో స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో ఈసారి ఎక్కువ మంది రైతులు పత్తి సాగు చేశారు. నెల రోజుల పాటు చినుకు లేక పత్తుల పని అయిపోయిందనుకున్న సమయంలో కురిసన ఓ మోస్తారు వర్షాలకు పత్తులకు ప్రాణం వచ్చినప్పటికీ ఎండు తెగులు సోకి పూత, కాత దశలో చేన్లు ఎండిపోతున్నాయి. ఆకులు వాలిపోయి, గూడలు రాలి రెండు మూడు రోజుల్లో మొత్తం చేను వాడిపోతోందని మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బూరు వెంకటేశ్వర్లు అనే రైతు ఆందోళన వ్యక్తం చేశాడు. ఎండు తెగులు సోకిన పత్తిని కాపాడుకునేందుకు వ్యవసాయ శాఖ అధికారులు తగిన సలహాలు సూచనలు ఇచ్చి పత్తి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాడు.

సీజేఐటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు


స్కాలర్ షిప్ పొందిన విద్యార్థులతో కళాశాల డైరెక్టర్ అగస్టిన్‌రెడ్డి

జనగామ, ఆంధ్రజ్యోతి: జనగామ క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు భారత్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇనుస్ట్రుమెంటేషన్ సంస్థ ఇచ్చే స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. సీఎస్ఈ విభాగంలో బి. యశ్వంత్‌రెడ్డి, ఈసీఈలో రోహిత్‌రెడ్డి, అఖిల, లహరి ఈ అవకాశాన్ని దక్కించుకున్నారు. వీరికి నాలుగు సంవత్సరాల బీటెక్ కోర్సు పూర్తయ్యేంత వరకు అయ్యే ఖర్చు, ట్యూషన్ ఫీజు సంస్థ చెల్లిస్తుందని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేయించిన అధ్యాపకుడు కె.సంతోష్‌కుమార్‌ను డైరక్టర్‌తో పాటు ప్రిన్సిపాల్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా అధికారి మన్వర్‌అలీ అభినందించారు. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులను డైరెక్టర్ ఫాదర్ టి.అగస్టీన్‌రెడ్డి అభినందించారు.

కలెక్టర్‌ను కలిసిన జిల్లా సాధన జేఏసీ

గుడిసెవాసుల సమస్య పరిష్కారంపై హర్షం


కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న జిల్లా సాధన జేఏసీ నాయకులు

జనగామ, ఆంధ్రజ్యోతి : పట్టణంలోని ఏసిరెడ్డినగర్‌లో 18 ఏళ్లగా గుడిసెలు వేసుకొని నివాసముంటున్న పేదల సమస్యలు కలెక్టర్ శ్రీదేవసేన పరిష్కరించడం పట్ల జనగామ జిల్లా సాధన సమితి హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం జేఏసీ చైర్మెన్ డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కలెక్టర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గుడిసెవాసులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. గుడిసెల స్థానంలో సమీకృత కలెక్టరేట్ భవనం నిర్మాణం త్వరితగతిన ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు లక్ష్మినారాయణనాయక్, దళితరత్న అవార్డు గ్రహీత రాజమౌళి, టీడీపీ నాయకుడు బొట్ల శ్రీనివాస్, టీజేఏసీ జిల్లా చైర్మన్ ఆకుల సతీష్, మునిసిపల్ వైస్ చైర్మన్ నాగారపు వెంకట్, సీపీఎం నాయకులు యు.రవి, కనకారెడ్డి, చిన్నశ్రీనివాస్, బూడిదగోపి, జి.కృష్ణ పాల్గొన్నారు.

వరంగల్ కోటను సందర్శించిన జేసీ


కోటలో శిల్పాలను పరిశీలిస్తున్న జేసీ వనజాదేవి

ఖిలావరంగల్: ఖిలావరంగల్ కోటను బుధవారం జాయింట్ కలెక్టర్ వనజాదేవి కుటుంబసభ్యులతో కలిసి సందర్శించారు. మధ్యకోటలోని కాకతీయుల కాలం నాటి శిల్పసంపదలు, కీర్తితోరణాలు, ఖుష్‌మహల్, శృంగారపుబావి, స్వయంభూదేవాలయం, ఏకశిలగుట్ట, గుండుచెరువు, రాతి, మట్టికోటలను వారు తిలకించారు.

సెప్టెంబర్ 3న నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు



విలేకరులతో మాట్లాడుతున్న కలెక్టర్ అమ్రపాలి

వరంగల్ కల్చరల్: ఈ నెల 25 నుంచి అర్బన్ జిల్లావ్యాప్తంగా వినాయకచవితి వేడుకలకు ప్రజలంతా భక్తిభావంతో జరుపుకోవాలని కలెక్టర్ ఆమ్రపాలి సూచించారు. ఇందుకు అన్ని శాఖలు విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆమె కోరారు. సెప్టెంబర్ 3న జరిగే నిమజ్జనానికి ముందస్తుగా ఏర్పాట్లు చేయాలన్నారు. బుధవారం అర్బన్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. హన్మకొండలోని బంధం చెరువు, పద్మాక్షిగుండం, చిన్న వడ్డేపల్లి చెరువు, కోట చెరువు, రంగం చెరువు, కట్టమల్లన్న చెరువు, బెస్తం చెరువు, హసన్‌పర్తి చెరువల వద్ద నగర పరిసరాల్లోని వినాయక ప్రతిమలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిమజ్జన తటాకాల వద్ద ప్రత్యేక ప్లాట్‌పామ్స్ ఏర్పాటు, క్రేన్ సౌకర్యాలను కల్పించాలని సాగునీటి పారుదల, మత్స్యశాఖ, గనుల శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు ఆటంకం కాకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. నిమజ్జనం సందర్భంగా వివిధ శాఖల తరపున పనిచేసే ఉద్యోగుల వివరాలు సేకరించి, వారికి భోజనవసతిని కల్పించాలని కలెక్టర్ దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. ఆ వివరాలను తనకు, సీపీకి అందించాలన్నారు. నిమజ్జనం జరిగే ప్రదేశాల్లో అంబులెన్స్‌ను కూడా అందుబాటులో ఉంచాలని వైద్యశాఖ అధికారిని కోరారు. గణేష్ మండపాల ఏర్పాటుకు స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి అనుమతిని తీసుకోనివారు ఇచ్చిన ఆదేశాలకు లోబడి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ శృతిఓఝూ, జేసీ దయానంద్, డీఆర్‌ఓ కే.శోభ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వేయిస్తంభాల గుడిలో వేడుకలపై పోస్టర్ ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ వేముల శ్రీనివాస్

వరంగల్ కల్చరల్: వరంగల్ మహానగరంలోని ప్రసిద్ధ చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో 49వ మహా గణపతి నవరాత్రి వేడుకలు ఈ నెల 25 నుంచి సెప్టెంబర్ 2 వరకు పెద్దఎత్తున నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల విశేషాలతో కూడిన కరపత్రాన్ని స్థానిక కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వద్దిరాజు రాజేందర్‌రావు మాట్లాడారు. కాకతీయుల కాలం నాటి మూల ఉత్తిష్ట గణపతికి ప్రతి రోజు బృహస్పతి గ్రహ అనుగ్రహానికై ప్రాచీన కోనేరు నుంచి తీర్థాభిషేకం నిత్యం అలంకరణతో వేడుకలు నిర్వహిస్తామన్నారు. 39వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల తొమ్మిది రోజులు నిత్యాన్నదానం నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

భారీ మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తాం : గంగు

ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ మాట్లాడుతూ 25న ఉదయం 5 గంటలకు ఉత్తిష్ట మూల గణపతికి ప్రాచీన కోనేరు నీటిచే అభిషేకం నిర్వహించి ఉత్సవాలకు అంకురార్పణ చేస్తామన్నారు. గణపతి నవగ్రహ పూజలు, కలుష స్థాపన, మండపారాధన, ఉత్సవ విగ్రహ ప్రతిష్ఠాపన, అఖండ దీపారాధన, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త కంజుల మహేష్ సహకారంతో లోక కల్యాణార్థం గణపతి నవగ్రహ రుద్రయాగం నిర్వహిస్తామన్నారు. స్థానిక కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ రుద్రేశ్వరాలయంలో భారీ మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేసి పూజారాధనలు చేయడం అభినందనీయమన్నారు. మట్టి విగ్రహాలనే పూజించాలని ఆయన భక్తులకు సూచించారు. గౌరిశెట్టి శంకర్ నారాయణ, చొల్లేటి కృష్ణమాచారి, గండ్రాతి రాజు, నిత్య హోమకర్త కంజుల మహేష్ పాల్గొన్నారు.

36 ఏళ్లుగా 'ఆదిదేవా' అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు



కేసముద్రం రైల్వేస్టేషన్ ఆవరణలో ఆదిదేవా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన గణేష్ మండపం

కేసముద్రం(మహబూబాబాద్ జిల్లా): ఎవరి వద్దకు వెళ్లి చందాలు వసూలు చేయకుండా గత 36 ఏళ్లుగా స్టేషన్ కేసముద్రం రైల్వేస్టేషన్ ఆవరణలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తోంది ఆదిదేవా వెల్ఫేర్ అసోసియేషన్. ఇది ఏర్పాటైన కొత్తలో(2011) కుల, మతాలకతీతంగా 78 మంది సభ్యులు ఉండేవారు. ప్రస్తుతం ఈసంఖ్య 205కు చేరింది. ప్రతి సభ్యుడు నెలకు రూ.200 చొప్పున పొదుపు జమ చేస్తున్నారు. ఇలా వసూలైన డబ్బులను అవసరం ఉన్నవారికి రుణాలిచ్చి వాటిపై వచ్చిన వడ్డీతో రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ సహకారంతో గణేష్ ఉత్సవాలకు కేటాయిస్తున్నారు. ఈ క్రమంలో ఈ సంఘం ఖర్చులతో సభ్యులంతా ఒకసారి తిరుపతి యాత్రకు వెళ్లగా మరోసారి 100 గ్రాముల వెండి నాణెం చొప్పున పంపిణీ చేశారు. ఈ ఏడాది ఉత్సవాల అనంతరం సెప్టెంబర్ 8న మళ్లీ తిరుపతి యాత్రతోపాటు 100 గ్రాముల వెండి నాణెం ఇచ్చేందుకు నిర్ణయించారు.

ఈసారి ఎన్నెన్నో ప్రత్యేకతలు

- ఈ నవరాత్రి ఉత్సవాలకు మండపం, వినాయక ప్రతిమ అలంకరణ కోసమే రూ.2.5లక్షలు వెచ్చిస్తున్నారు.
- నిమజ్జనమునకు రూ.లక్ష కేటాయిస్తారు.
- గణేష్ మండపం వద్ద ఈనెల 26న హన్మకొండ సప్తస్వర మ్యూజిక్ అకాడమీ ఎమ్డీ.లాయఖ్ అహ్మద్‌చే అన్నమాచార్య కీర్తనల ఆలాపన కార్యక్రమం ఉంటుంది.
- 28న కోదాడ చిల్లంచెర్ల భాస్కర్‌చే భజన కార్యక్రమం, 8వ రోజు లక్ష ఉండ్రాళ్లు, 9వ రోజున లక్షపుష్పార్చన ఇవేగాక బెలున్, ఫలాలు, కూరగాయలుతో అలంకరణలు ఏర్పాటు చేస్తున్నారు.
- గతేడాది వినాయకుని లడ్డును వేలంలో రూ.1.18లక్షలకు వోలం బుచ్చిలింగం సొంతం చేసుకున్నారు. ఈసారి ఎంత పోటీ ఉంటుందోననే ఆసక్తి ఉంది.
- రూ.35వేల విలువైన బంగారు పూతతో ఉన్న వెండి జంజెం వినాయక విగ్రహానికి ఏర్పాటు చేయనున్నట్లు అసోసియేషన్ బాధ్యులు తేరాల శ్రీనివాస్, మంచెన శ్రీనివాస్, రావుల మురళి, వోలం రమేష్, తోట మధు, మన్నె శ్రీహరి, తేరాల శ్యాం, ఎమ్డీ.షబ్బీర్ తెలిపారు.



రావయ్యా గణపయ్య

రేపు వినాయక చవితి

ఆదిదేవుడు.. లంబోదరుడు.. గణపయ్య.. గణేషుడు.. ఇలా ఏ పేరుతో పిలిచినా పలికి, భక్తకోటికి ఎదురయ్యే విఘ్నాలను పటాపంచలు చేసే కృపామయుడు వినాయకుడు. తమ మొర ఆలకించి, కోర్కెలు తీర్చే దైవానికి వినాయక చవితి సందర్భంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు భక్తులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే వాడవాడలా గణపతి మండపాలు వెలిశాయి.. నేటి సాయంత్రం కల్లా విగ్రహాలు కొని, మండపాల వద్దకు చేర్చడంపై భక్తులు దృష్టిసారించారు. ఈనేపథ్యంలో వరంగల్ నగరంలోని ఎంజీఎం రోడ్‌లో వినాయక విగ్రహాల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. మొత్తంమీద సర్వత్రా వినాయక చవితి సందడి సంతరించుకుంది.

మట్టెవాడ(వరంగల్ అర్బన్ జిల్లా)

సర్వత్రా గణేష్ ఉత్సవాల సందడి మొదలైంది. వాడవాడన విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు భక్తులు సిద్ధమవుతున్నారు. తొలి పూజలు అందుకునే గణపయ్య కొలువుతీరే మండపాలు సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటున్నాయి. మండపాల నిర్వాహకులు వారి అభిరుచులకు అనుగుణంగా విగ్రహాలు కొనడంతో పాటు మండపాలను ఏర్పాటు చేయిస్తున్నారు. వరంగల్ నగరంలో ఒక్కో మండపం నిర్మాణానికి రూ.50 వేల నుంచి లక్ష దాకా ఖర్చు చేస్తున్నారు. చిన్న మండపాల నిర్మాణానికి రూ.10 వేల నుంచి 20 వేల దాకా ఖర్చు చేస్తున్నారు. నగరంలో ఎంజీఎం రోడ్డు, సెంట్రల్ జైలు నుంచి ములుగురు రోడ్డు వరకు, రంగంపేట ప్రాంతంలో, రామన్నపేట, ఎస్వీఎన్ రోడ్డు, కార్పొరేషన్ కార్యాలయం సమీపంలో, ఖిలావరంగల్ రోడ్డు, ఎనుమాముల రోడ్డులో విగ్రహాల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. విగ్రహాల ధరలు సుమారు రూ.3వేల నుంచి మొదలై ఆయా విభిన్న శైలి, ఎత్తును (ఫీట్లు) రూ. 30 వేల వరకు ధరలు పలుకుతున్నాయి. మట్టి విగ్రహాలకు ఈ ఏడాది మంచి డిమాండ్ ఉంది. వరంగల్ కల్పలత సూపర్ బజారు ఆవరణంలో, మున్సిపల్ కార్పొరేషన్ సమీపంలో మట్టి విగ్రహాల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. మట్టి విగ్రహాల ధరలు విపరీతంగా ఉన్నాయని కొనుగోలు దారులు చెబుతున్నారు. మట్టి విగ్రహాలకు సుమారు 4 ఫీట్ల విగ్రహానికి రూ. 8 వేల వరకు ధర ఉందని, మంచి ఆకర్షణ రూపంలో ఉన్న విగ్రహాలకు అధికంగా ధరలు ఉన్నాయని వాపోతున్నారు.

భవంతులు, రాజగోపురాల నమూనాలతో..

గణేష్ ఉత్సవాలలో భాగంగా పిన్నవారివీధి, దుర్గేశ్వరాలయ వీధి, పాత బీట్‌బజార్, కాశిబుగ్గ, గిర్మాజిపేట, బట్టలబజార్, కొత్తవాడ, హన్మకొండ అంబేద్కర్ సెంటర్, హన్మకొండ చౌరస్తా, టైలర్ స్ట్రీట్, కొతూర్తు జెండా, కాజిపేట, సిద్దార్థనగర్ తదితర ప్రాంతాల్లో మండపాలను నిర్వాహకుల అభిరుచుల మేరకు నిర్మిస్తున్నారు. ముఖ్యంగా వివిధ రకాల దేవాలయాలు, అందమైన భవంతులు, పురాతన కట్టడాలు, రాజగోపురాల తరహాల్లో నిర్మించేందుకు లక్షల్లో ఖర్చు చేస్తున్నారు. కొన్ని మండపాలలో భారీ సెట్టింగ్‌లలో మండపాలను నిర్మించడంతోపాటు డెకరేషన్ చేస్తున్నారు. విద్యుత్తు దీపాలంకరణ బారీగా ఏర్పాటు చేస్తున్నారు. వీటికితో అందమైన పూలకుండిలను ఏర్పాటు చేస్తున్నారు.

'గ్రేటర్'లో 1800 విగ్రహాల ఏర్పాటు..

గ్రేటర్ వరంగల్ పరిధిలో సుమారు 1500 నుంచి 1800ల వినాయక విగ్రహాల ఏర్పాటు జరుగుతుందని ఉత్సవ సమితి నిర్వాహకులు చెబుతున్నారు. ప్రతి వాడవాడన వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. పోలీసులు విగ్రహాల ఏర్పాటు నిర్వాహకులకు సూచనలు, సలహాలు ఇస్తు సమీప పోలీసు స్టేషన్ నుంచి అనుమతులు తీసుకోవాలని సూచిస్తున్నారు.

- వినాయక చవితి ఉత్సవాలకు వాడవాడలా వెలుస్తున్న మండపాలు
- ఊపందుకున్న విగ్రహాల కొనుగోళ్లు
- ఏర్పాట్లలో నిమగ్నమైన అధికార యంత్రాంగం

గణేశ్ ఉత్సవాలపై సీపీ సమీక్ష



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీపీ సుధీర్‌బాబు

వరంగల్ అర్బన్ క్రైం : గణేశ్ నవరాత్రులతో పాటు నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు అధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని వరంగల్ నగర సీపీ సుధీర్‌బాబు సూచించారు. బుధవారం కమిషనరెట్ కార్యాలయంతో పోలీసు అధికారులతో సీపీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ అధికారులకు కొన్ని సూచనలు చేశారు. సీపీ మాట్లాడుతూ.. పోలీసు అధికారులు గణేశ్ మండపాల వద్దకు వెళ్లి ఉత్సవ కమిటీలకు తగు సూచనలు చేయాలని అన్నారు. మండపాల వద్ద రాత్రి, పగలు సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని అన్నారు. గణేశ్ నిమజ్జనం రోజున చిన్నవడ్డేపల్లి చెరువు, పద్మాక్షిగుండం, కోటచెరువు, బందం చెరువు, ఉర్సు చెరువు, కట్టమల్లన్న చెరువుల వద్ద ఒక రోజు ముందుగానే క్రేయిన్‌లను అమర్చుకోవాలని సూచించారు. నిమజ్జన సమయంలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, సిటిజన్ వలింటర్ల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. రౌడీషీటర్ల సేవలను బందోబస్తులో వినియోగించుకోవాలన్నారు. డీసీపీలు వేణుగోపాల్‌రావు, ఇస్మాయిల్, వెంకన్న, ఏసీపీలు పాల్గొన్నారు.



వరంగల్‌లోని ఎంజీఎం వద్ద అమ్మకానికి సిద్ధంగా ఉన్న గణపతి విగ్రహాలు

చిట్టి చేతులు.. మట్టి విగ్రహాలు



మట్టి విగ్రహాలు తయారు చేస్తున్న ఎస్ఎంఆర్ స్కూల్ విద్యార్థులు

వడ్డేపల్లి: పలకా బలపం పట్టిన చిన్నారులు పర్యావరణ పరిరక్షణలోనూ మేముసైతం అంటూ చేయి చేయి కలిపారు. ఒకే రోజున వేయి మట్టి విగ్రహాలను తయారు చేసి పర్యావరణ ప్రేమికుల ప్రశంసలను అందుకున్నారు. హన్మకొండ కేఎల్ఎన్ రెడ్డి కాలనీలోని ఎస్ఎంఆర్ ప్లే వే స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయుల సహకారంతో వేయి మట్టి వినాయక విగ్రహాలను బుధవారం ఒక్క రోజున తయారు చేశారు. పాఠశాల ఆధ్వర్యంలో వీటిని హన్మకొండలోని ప్రధాన కూడళ్లలో పెట్టి భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. నేడు(గురువారం) మట్టి వినాయక విగ్రహాలతో విద్యార్థులు హన్మకొండలో ర్యాలీ నిర్వహించి, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యతకపై అవగాహన కల్పిస్తారని కరస్పాండెంట్ వెలగందుల ముక్తీశ్వర్ తెలిపారు.

16 ఏళ్లుగా.. మట్టి వినాయకుడే..



మట్టి వినాయక విగ్రహాలను తయారుచేస్తున్న విద్యార్థులు

పర్వతగిరి(వరంగల్ రూరల్ జిల్లా): ఊరంతా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిస్తుంటే.. కల్లెడ రూరల్ స్కూల్‌లో మాత్రం మట్టి ప్రతిమలే పూజలు అందుకుంటాయి. ఈ ఆనవాయితీ గత 16 ఏళ్లుగా(2001 నుంచి) ఆ బడిలో నడుస్తోంది. తాము తయారుచేసిన మట్టి విగ్రహాలను కల్లెడలో ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు. ఈ బడిలో ఏటా వినాయక చవితికి ముందే ఐదుగురు టీచర్లు, ఉత్సాహవంతులైన విద్యార్థులతో కలిసి కమిటీలను ఏర్పాటుచేస్తారు. చెరువునుంచి రేగడిమట్టిని సేకరించి మట్టివిగ్రహాలను విద్యార్థులతో తయారుచేయించే ప్రక్రియను కమిటీ పర్యవేక్షిస్తుంది. ఆర్డీఎఫ్ నిర్వహిస్తున్న వనితా అచ్యుతాపాయ్ కళాశాలలో సైతం 2007 నుంచి మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నారు. కళాశాల ప్రారంభించిన నాటి నుంచే మట్టి విగ్రహాలనే వినాయక చవితి సందర్భంగా ప్రతిష్ఠిస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి



పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో పాఠశాలలో మట్టి వినాయకవిగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నాం. నేను పాఠశాలకు 2000 సంవత్సరంలో వచ్చాను. అనంతరం 2001 నుంచే మట్టి విగ్రహాలను ఏర్పాటుచేస్తున్నాం. మాతో పాటు కళాశాల నిర్వాహకులు సైతం మట్టివిగ్రహాలనే ప్రతిష్ఠిస్తున్నారు. ఇలా ప్రతీఒక్కరూ మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠిస్తే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు.

- శ్రీధర్, హెచ్‌ఎం, కల్లెడ రూరల్ స్కూల్

మట్టి గణపయ్య విగ్రహాల తయారీలో విద్యార్థులు





మట్టి వినాయక విగ్రహాలను తయారుచేస్తున్న విద్యార్థులు (ఇన్‌సెట్‌లో) మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతులమీదుగా పర్యావరణ మిత్ర అవార్డు అందుకుంటున్న పాఠశాల యాజమాన్యం(ఫైల్)

హసన్‌పర్తి(వరంగల్ అర్బన్ జిల్లా): వరంగల్ నగర పరిధిలోని 56వ డివిజన్‌లోని హసన్‌పర్తి సుజాత విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు గత 11 ఏళ్లుగా మట్టి వినాయక విగ్రహాలు తయారుచేసి, ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారయ్యే విగ్రహాల వాడకంతో కలిగే కాలుష్యంపైనా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలతో కరపత్రాలను రూపొందించి పంపిణీ చేస్తున్నారు. ఇందుకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు సహకరిస్తున్నారు. హసన్‌పర్తి, మునిపల్లి, గంటూర్‌పల్లి, పెంబర్తి గ్రామాలను దత్తత తీసుకుని మట్టి వినాయక విగ్రహాలను గ్రామస్తులకు ఉచితంగా అందజేస్తున్నారు ఈ పాఠశాల విద్యార్థులు. పర్యావరణ స్పృహ, పాఠశాల నిర్వహించిన కార్యక్రమాలను గుర్తించిన సెంటర్‌ఫర్ ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ (సీఈఈ) పర్యావరణ మిత్ర అవార్డును దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతులమీదుగా అందించింది. 2011 నుంచి ఇప్పటివరకు 5 సార్లు పర్యావరణ మిత్ర అవార్డులను అందుకున్నారు.

పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

పర్యావరణ పరిరక్షణే మా పాఠశాల ధ్యేయం. 2003లోనే ఎన్‌జీసీ యూనిట్‌ను స్థాపించి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ సంవత్సరం మొక్కల పంపిణి, మట్టి విగ్రహాల పంపిణీని మొదలుపెట్టాం. విద్యార్థులతో మట్టి విగ్రహాలను తయారు చేయించి, ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. కొన్ని గ్రామాలను దత్తత తీసుకుని కాలుష్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. ఉచిత మట్టి వినాయక విగ్రహాల కోసం 98665 74875లో సంప్రదించొచ్చు.

- ఆకుతోట శాంతారాంకర్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

‘బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017’విజేత?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. **2017కి గాను ‘మాలతి చందూర్’ సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?**
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. **కమ్యూనికేషన్ రంగంలో విశిష్ట సేవలందించినందుకు ‘మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017’కి ఎంపికైన ఇండో అమెరికన్?**
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్

3. **ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?**
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్జిమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్టియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. **షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన ‘అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ’ నివేదికలో తొలిస్థానం పొందింది?**
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. **2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?**
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. **‘బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017’ పురుషుల సింగల్స్ విజేత?**
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వొనిమిర్ డుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. **ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. **ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై ‘మూడ్ ఆఫ్ ద నేషన్’ పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?**
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. **మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?**
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. **ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?**
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. **తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?**
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్ధిపేట)
సి) నవిపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. **2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?**
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. **ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే ‘వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017’కి ఎంపికైనది?**
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. **2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మందన(క్రికెట్)

15. **‘ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017’కి ఆతిథ్యమిస్తున్న నగరం?**
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హంగ్జే(చైనా)

16. **ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని ‘సద్భావన దివస్’గా నిర్వహిస్తారు?**
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. **భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన ‘నావికా సాగర్ పరిక్రమ’ ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?**
ఎ) ఐఎన్‌ఎస్‌వి తరిణి
బి) ఐఎన్‌ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్‌ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్‌ఎస్‌వి తలాష్

18. **రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం ‘సాంస్కృతిక రథాన్ని’ ఎక్కడి నుంచి గ్రహించారు?**
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. **‘నికోలాయ్ కుద్‌షెవ్’ ఇటీవల ఏ దేశం తరఫున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?**
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్

20. **భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?**
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సొహేల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. **పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?**
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మివిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. **2017కిగాను ‘స్పానిష్ సూపర్ కప్’ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?**
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లిష్ ప్రిమీయర్ క్లబ్ డి) రివర్స్ ప్లెటో క్లబ్

23. **2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని ‘పోలియో రహిత దేశం’గా ప్రకటించింది?**
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్థాన్

24. **‘అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018’కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?**
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. **భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)**
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. **భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేథోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?**
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. **హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?**
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. **ఇటీవల విడుదలైన ‘ఇండియా ఎట్ 70; స్నాప్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్’ పుస్తక రచయిత?**
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృతా వర్గీస్ డి) అరుంధతిరాయ్

29. **మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ‘నమో యువ రోజ్‌గార్ కేంద్ర’ ప్రధాన ఉద్దేశం?**
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. **2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?**
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. **కేంద్రమంత్రి స్మృతి ఇరాని ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ ‘ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్’ ఏ రాష్ట్రానికి చెందింది?**
ఎ) చత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. **‘ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సెల్’ 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?**
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. **శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?**
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నిహ్

34. **ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?**
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. **స్కూల్ టీచర్ల కోసం ‘మేఘశాల’ అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?**
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యాన

క్రీడా పురస్కారాలు

36. **2017కిగాను ‘రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున’ అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?**
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ధక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. **2017కిగాను ‘ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య’ అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?**
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపిచంద్

38. **2017కిగాను ‘రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న’కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝూరియ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?**
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. **దేవేంద్రతోపాటు 2017కిగాను ‘ఖేల్‌రత్న’ పొందిన మరో క్రీడాకారుడు?**
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

